టీజీవో నూతన కార్యవర్గం ఎన్నిక

నల్గొండ సంక్షేమం, న్యూస్‌టుడే: తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎం.శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా బాలరాజుగౌడ్ ఎన్నికయ్యారు. టీజీవోల సంఘం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం నల్గొండలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. గౌరవ అధ్యక్షుడిగా ఎండి.ముజీబుద్దీన్, అసోసియేట్ అధ్యక్షుడిగా బి.అమరేందర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా ఎండీ.ఇస్మాయిల్, జి.వెంకటేశ్వర్లు, ఎం.చరిత, సెక్రటరీగా జె.బాలరాజ్‌రెడ్డి, సహాయ కార్యదర్శులుగా ఎండీ.అక్తర్ పర్వేజ్, ఆర్.కనకదుర్గ, కోశాధికారిగా కె.సందీప్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎండీ.మహమూద్‌అలీ, ప్రచార కార్యదర్శిగా ఎండీ.హనీఫ్, ఆఫీస్ సెక్రటరీగా ఎండీ.జాకీర్ అలీ, కల్చరల్ సెక్రటరీగా ఎ.కాసీం, క్రీడా అండ్ గేమ్స్ సెక్రటరీగా డా.ఎస్.రాజారామ్, కార్యవర్గ సభ్యులుగా వి.శివకుమార్, రవీందర్, బి.ప్రసాద్, ఎస్.శ్రావణ్‌కుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం 2024-25 నుంచి 2026-27 వరకు మూడు సంవత్సరాల పాటు కొనసాగనుంది. టీజీవోల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధానకార్యదర్శి ఏ.సత్యనారాయణ, శ్యాం, పరమేశ్వర్‌రెడ్డి, ప్రేమ్ కరణ్‌రెడ్డి, ఆర్.ఎస్.మూర్తి, గోనే మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న టీజీవోల సంఘం జిల్లా నూతన కార్యవర్గం

నేటి నుంచి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు

నల్గొండ విద్యావిభాగం, న్యూస్‌టుడే: నల్గొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ శాసన మండలి ఎన్నికకు ఓటరు నమోదు ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ నెల 30 నుంచి నవంబరు 6వ తేదీ వరకు ఓటు నమోదుకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు నమోదుకు పారం-19 ద్వారా ఆఫ్‌లైన్‌లోనూ, ఆన్‌లైన్‌లోనూ దరఖాస్తు చేసుకోవచ్చు. గతంలో ఓటు నమోదు చేసుకున్న వారు సైతం మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అన్ని యాజమాన్యాల ప్రభుత్వ పాఠశాలలు, అన్ని రకాల కళాశాలలు, విశ్వవిద్యాలయాలతో పాటు నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ విద్యా సంస్థల ఉపాధ్యాయులు సైతం ఓటు నమోదుకు అర్హులు.

నీటి వనరుల రక్షణకు అడుగులు

❑ ఆక్రమణల గుర్తింపునకు కదిలిన యంత్రాంగం

ఈనాడు, నల్గొండ – న్యూస్‌టుడే, నల్గొండ పురపాలిక : ప్రభుత్వ ఆదేశాలతో నీటి వనరులకు రక్షణగా అధికార యంత్రాంగం కదులుతోంది. నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి జిల్లాల్లోని నీటి వనరుల ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లలో ఆక్రమణలు ఏమైనా ఉన్నాయా, కబ్జాలకు గురయ్యాయా.. అనే వివరాలను సేకరిస్తున్నారు. మరోవైపు ఏళ్లుగా ఆయా ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలు ఈ సర్వేలతో ఆందోళన చెందుతున్నారు.

సూర్యాపేట సద్దుల చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌ల పరిధిలో ఇటీవల సర్వేకు వెళ్లారు. బాధితులు సర్వేను అడ్డుకోవడంతో పాటు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఈ నేపథ్యంలో జనావాసం లేని ప్రాంతాల్లో చెరువులను ఆక్రమించి స్థిరాస్తి వ్యాపారం చేస్తూ వెంచర్లు వేసిన వాటిని తొలి దశలో సర్వే చేయనున్నట్లు తెలిసింది. పురపాలికల్లో రెవెన్యూ, నీటిపారుదల శాఖలతో కలిసి పుర అధికారులు, మండల, గ్రామ స్థాయిలో రెవెన్యూ నీటిపారుదల శాఖ అధికారులు ఈ సర్వేలు నిర్వహించనున్నట్లు తెలిసింది.

నల్గొండ: కేశరాజుపల్లి మేడికుంట చెరువు ఎఫ్‌టీఎల్‌లో నిర్మించిన ప్రహరీ

అనుమతుల్లేకుండానే నిర్మాణాలు

రెవెన్యూ శాఖలోని లొసుగులు, నీటిపారుదల, పురపాలిక అధికారుల నిర్లక్ష్యంతో చాలా చెరువుల్లోని శిఖం భూములు, ఎఫ్‌టీఎల్ పరిధిలో అనుమతుల్లేకుండానే నిర్మాణాలు చేపట్టారు. హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారితో పాటు నార్కట్‌పల్లి - అద్దంకి రహదారుల పక్కన ఉన్న చెరువులు గత పదేళ్లలో అనేకం కబ్జాకు గురయ్యాయి. స్థిరాస్తి వ్యాపారులకు స్థానిక రాజకీయ నాయకుల అండ ఉండటంతో ఈ క్రతువు గత పదేళ్లలో యథేచ్ఛగా సాగింది.

☛ నల్గొండ, చౌటుప్పల్, భువనగిరి, కోదాడ, మిర్యాలగూడ, బీబీనగర్, కోదాడ ప్రాంతాల్లో ఈ ఆక్రమణల దందా ఎక్కువగా ఉంది. కొన్ని ప్రాంతాల్లోనే అధికారులు నిర్మాణాలకు అనుమతులు ఇవ్వగా... చాలా ప్రాంతాల్లో అనుమతులు లేకుండానే పదుల సంఖ్యలో నిర్మాణాలు చేపట్టారు.

కబ్జా దృష్టాంతాలు కొన్ని..

☛ నల్గొండ పురపాలిక పరిధి కేశరాజుపల్లిలో నార్కట్‌పల్లి -అద్దంకి రహదారి పక్కనే పాతపల్లెకు వెళ్లే మార్గంలో మేడికుంట చెరువులో ఎఫ్‌టీఎల్ పరిధిలో రూ.కోట్ల విలువైన స్థలంలో కొందరు వ్యాపారులు ప్రహరీ నిర్మించారు. కతాల్‌గూడ చెరువు కనుమరుగవుతోంది.

☛ కోదాడ పెద్ద చెరువు సైతం సుమారు 200 ఎకరాల్లో కబ్జాకు గురైందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. పెద్ద చెరువు అలుగుకు అడ్డంగా అక్రమ నిర్మాణాలు చేపట్టడంతోనే ఇటీవల వరదలు వచ్చాయని ప్రభుత్వానికి అధికారులు నివేదిక సమర్పించారు.

☛ నకిరేకల్ పెద్దచెరువును రూ.6 కోట్ల వ్యయంతో మినీ ట్యాంకు బండుగా అభివృద్ధి చేశారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో సుమారు 40కిపైగా అక్రమ నిర్మాణాలున్నట్లు గతంలోనే అధికారులు గుర్తించారు.

☛ భువనగిరి, బీబీనగర్ మండలాల్లోనూ పలు చెరువులు ఆనవాళ్లు కోల్పోతున్నాయి.

☛ చౌటుప్పల్ మండలంలోనూ పలు చెరువుల్లో స్థిరాస్తి వ్యాపారులు అక్రమ నిర్మాణాలు చేపట్టారు.

☛ సూర్యాపేట సద్దుల చెరువులో ప్రస్తుతం సర్వే కొనసాగుతోంది.

☛ హుజూర్‌నగర్, తుంగతుర్తి నియోజకవర్గాల్లోనూ ఫిర్యాదులు వచ్చిన ఆక్రమణలపై అధికారులు సర్వే నిర్వహించనున్నారు.

పక్షం రోజుల్లో ఎక్కువ ఆక్రమణలున్న వాటిని గుర్తించి ఎంత మేరకు భూమి కబ్జాకు గురయిందో నిర్ధారించి తదుపరి చర్యలను సూచించాలని తెలుపుతూ సమగ్ర నివేదికను సర్కారుకు సమర్పించనున్నారు. ఉమ్మడి జిల్లాలో గత సర్వే ప్రకారం వివరాలు

మొత్తం చెరువులు, కుంటల సంఖ్య: 4454
50 శాతం కంటే ఎక్కువగా ఆక్రమణకు గురైనవి: 250
25 శాతం మేర అన్యాక్రాంతమైనవి: 500
మరికొన్ని చెరువులు పాక్షికంగా ఆక్రమణకు గురైనట్లు అధికారులు గుర్తించారు

ఏఎమ్మార్పీ నీటి విడుదలలో ఆటంకాలు తలెత్తొద్దు: ఈఎన్‌సీ

పెద్దఅడిశర్లపల్లి, న్యూస్‌టుడే: ఏఎమ్మార్ ప్రాజెక్టు పుట్టంగండి సిస్టర్న్ మరమ్మతులకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని నీటి పారుదల శాఖ ఈఎన్‌సీ నాగేందర్‌రావు సూచించారు. ఆదివారం ఆయన ప్రాజెక్టు సీఈ అజయ్‌కుమార్‌తో కలిసి పుట్టంగండి సిస్టర్న్‌పై కూలిన రక్షణ గోడను పరిశీలించారు. జరుగుతున్న మరమ్మతులు, చేయాల్సిన పనులను అడిగి తెలుసుకున్నారు. పూర్తి స్థాయి మరమ్మతులకు అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి పంపాలని స్థానిక ఇంజినీర్లకు సూచించారు. ప్రాజెక్టు నుంచి నీటి విడుదలలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈఈ సత్యనారాయణ, డీఈ నాగయ్య, శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

సిస్టర్న్‌ను పరిశీలిస్తున్న ఈఎన్‌సీ నాగేందర్‌రావు, సీఈ అజయ్‌కుమార్

యాదాద్రీశులకు భక్తుల దైవారాధనలు

యాదగిరిగుట్ట, న్యూస్‌టుడే: యాదాద్రి పుణ్యక్షేత్రంలో భక్తజనుల ఆర్జిత పూజలతో పంచ నారసింహుల సన్నిధిలో ఆధ్యాత్మికత నెలకొంది. సుప్రభాతంతో వేకువజామున మొదలైన నిత్యారాధనలు రాత్రివేళ జరిపిన శయనోత్సవం కైంకర్యంతో తెరపడింది. మధ్యాహ్నం వరకు దైవ దర్శనానికి భక్తులు బారులు తీరారు. పూజారులు మూల వరులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీసుదర్శన హోమం, నిత్యకల్యాణం, స్వర్ణ పుష్పార్చన, అలంకార సేవోత్సవాలు ఆలయ ఆచారంగా కొనసాగించారు. గర్భాలయంలో కొలువై ఉన్న స్వయంభువులను మహాముఖ మండపంలో దూరం నుంచే స్మరిస్తూ, భక్తులు భక్తితో దర్శించుకున్నారు. సాయంత్రం శ్రీలక్ష్మీనరసింహస్వామి అలంకార సేవోత్సవాన్ని నిర్వహించారు. రాత్రి వేళ ఆరాధన, సహస్రనామార్చన చేపట్టారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT L.B.NAGAR
O.S.No.297 OF 2024
Between:
Thadakamalla Ramu. ...Plaintiff
AND
Chanda Venkataramana. ...Defendant
To,
Chanda Venkataramana, S/o. Mallaiah, aged about 45 years, Occ: Business, R/o. Stay & See Ready made Shop, Ramalayam Complex, Deverakonda, Nalgonda District
Please take notice that the Plaintiff herein has filed the above suit for recovery of amounts along with interest.
The suit is posted on 25.10.2024 for appearance of the Defendant. You are required to appear before the Court of Hon'ble Principal Junior Civil Judge, Medchal - Malkajgiri District, At L.B.Nagar on 25.10.2024 at about 10:30 AM either personally or through Advocate, failing which the matter would be decided ex-parte.
(BY ORDER OF THE COURT)
Sd/- MOHD. MUZAKKIR AHMED QAYYUMI, ADVOCATE
Office: Milano Residency, H.No.5-9-22/1/16/2, Plot No.302, Flat No.102 Adarsh Nagar, Hyderabad, Mobile: 90302 36144

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL - MALKAJGIRI DISTRICT, AT L.B.NAGAR
I.A.No. 189 OF 2024
IN
O.S.No.297 OF 2024
Between:
Thadakamalla Ramu. ...Petitioner/Plaintiff
AND
Chanda Venkataramana. ...Respondent/Defendant
To,
Chanda Venkataramana, S/o. Mallaiah, aged about 45 years, Occ: Business, R/o. Stay & See Readymade Shop, Ramalayam Complex, Deverakonda, Nalgonda District
Please take notice that the Plaintiff herein has filed the above suit for recovery of amounts along with interest and also filed an application for attachment of property.
The petition is posted on 25.10.2024 for appearance of the Respondent/Defendant. You are required to appear before the Court of Hon'ble Principal Junior Civil Judge, Medchal - Malkajgiri District, At L.B.Nagar on 25.10.2024 at about 10:30 AM either personally or through Advocate, failing which the matter would be decided ex-parte.
SCHEDULE OF PROPERTY
All that the lands in Sy. No. 13/ఇ1 admeasuring Ac. 3.100 Gts. and Sy. No. 18/1ఇ/1/1/2 admeasuring Ac. 1.34 Gts., total admeasuring Ac. 5.04 Gts. situated at Takatapalli Village, Chintapalle Mandal, Nalgonda Distrcit, bounded as under: North: Land of Nenavath Bichya, South: Land of Mamidi Bixamaiah, East: Land of Nenavath Ramdasu, West: Land of Chanda Mallaiah.
(BY ORDER OF THE COURT)
Sd/- MOHD. MUZAKKIR AHMED QAYYUMI, ADVOCATE
Office: Milano Residency, H.No.5-9-22/1/16/2, Plot No.302, Flat No.102 Adarsh Nagar, Hyderabad, Mobile: 90302 36144

కొండబొరియ కాదు.. అయోధ్య రామస్వామి ఆలయం

ఈ పక్కచిత్రాన్ని చూడండి. కొప్పోలు ఆములూరు మధ్య గుట్టపై కొండబొరియలో ఉన్న పురాతన అయోధ్యరామస్వామి ఆలయం. ఏనాడూ దీపం పెట్టి పూజలకు నోచుకోని దేవుడు ఈయనే. ఈయన పేరుమీద 21 ఎకరాల భూమి ఉంది. కాని పైసా కౌలు ఇచ్చేవారు లేరు. వాటిని వసూలు చేసి పూజలు చేసి ఆలయాన్ని అభివృద్ధి చేసేవారు కానరారు. ఇంతకీ ఈయన పేరుమీద ఉన్న భూమి కౌలు డబ్బులు వస్తే ఈ ఆలయం అభివృద్ధికి నోచుకునే దని స్థానికుల అభిప్రాయం.

హనుమా... ఆక్రమణలు కనుమా..!

గుర్రంపోడు, న్యూస్‌టుడే:

గుర్రంపోడు మండలం కొప్పోలు పరిధిలోని దేవాలయ భూములు క్రమంగా మాయమవుతున్నాయి. ఇరవైయేళ్ల క్రితం వందెకరాలకు పైగా ఉన్న ఈ భూములు, ప్రస్తుతం 80 ఎకరాలకే ఆధారాలు కనిపిస్తున్నాయి. దాదాపు ఇరవై ఎకరాలకు పైగా కనుమరుగైపోయాయి. గత నాలుగేళ్లుగా దేవుళ్ల భూముల వ్యవహారం తేల్చాలని గ్రామస్థులు దేవాదాయశాఖకు, జిల్లా రెవెన్యూ యంత్రాంగానికి ఫిర్యాదు చేసినా పట్టించుకోని పరిస్థితి కనిపిస్తోంది.

పరిశీలన

కొప్పోలులోని ఆంజనేయస్వామి

పూర్తి వివరాలు సేకరిస్తున్నాం..
– కిరణ్‌కుమార్, తహసీల్దార్

కబ్జాకు గురైనట్లు చెబుతున్న భూముల పూర్తి వివరాలు సేకరిస్తున్నామని.. కబ్జా చేసిన రైతులను గుర్తించి సర్వే చేసి హద్దు రాళ్లు పాతించి కమిటీలకు అప్పగిస్తామన్నారు.

❐ గత 70 ఏళ్లుగా దేవుళ్లభూములపై కబ్జాదారుల కన్నుపడింది. అందినకాడికి తమ పక్కన ఉన్న భూమిని తమ వాటిలో కలిపేసుకున్నారు. కొప్పోలులో ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి దేవుడి పేరుమీద 212, 214, 343, 344, 345, 346 సర్వేనంబర్లలో 15 ఎకరాల వరకూ ఉండగా, 1,378 సర్వేనంబరులో మరో 11.07 ఎకరాలు ఉంది. కానీ ఈ 11 ఎకరాల భూమి మాత్రం కనిపించటంలేదని గ్రామస్థులు చెబుతున్నారు. ఇందులో 212, 214 సర్వేనంబర్లలోని మూడు ఎకరాలు ఆక్రమణలో ఉన్నట్లు చెబుతున్నారు.

❐ సదాశివుడి పేరున 290, 350, 390 సర్వేనంబర్లలో 15 ఎకరాలు ఉండగా.. ప్రస్తుతం రెండు ఎకరాలు కబ్జాకు గురైంది. ప్రస్తుతం ఎవరి ఆధీనంలో ఉందో తెలియని పరిస్థితి. అయోధ్యరామస్వామి పరిస్థితి మరింత అధ్వానంగా ఉంది. ఆయన పేరుమీద 423, 424, 425, 444 సర్వే నంబర్లలోని ఉందని చెబుతున్న 21 ఎకరాల భూమి ప్రస్తుతం ఎక్కడ ఉందన్నది తెలియటంలేదు. కేవలం రికార్డుల్లో మాత్రమే కనిపిస్తోంది. చాలా కాలంగా ఈ భూములను చుట్టుపక్కలవారే తమ భూముల్లో కలుపుకున్నారన్న ఆరోపణ ఉంది. ఆంజనేయస్వామి పేరున 191, 349, 197 సర్వే నంబర్లలో ఉన్న 20 ఎకరాల్లో ఐదు ఎకరాలు కబ్జాకు గురయ్యాయి.

❐ వందకు పైగా ఎకరాల్లో ఉండాల్సిన దేవుళ్ల భూములు 80 ఎకరాలకు తగ్గిపోగా.. అందులో చాలావరకు కబ్జాలకు గురవటంతో ప్రస్తుతం 50 ఎకరాలకే కౌలు వేలం పాడుతున్నారు. అందులో కొందరు రైతులు కౌలు ఎగ్గొడుతుండటంతో పాతిక ఎకరాలకే కౌలు వసూలు అవుతోంది. దీంతో ఏటా రూ.8లక్షలకు పైగా వసూలు కావాల్సిన ఆదాయం ప్రస్తుతం రెండున్నర లక్షలకే పరిమితమవుతోందని దేవాలయ కమిటీ సభ్యులు చెబుతున్నారు.

కొండంత ఆశతో..!



దేవరకొండ రెవెన్యూ డివిజన్ కేంద్రం

దేవరకొండ, న్యూస్‌టుడే: గతమెంతో ఘనమైనప్పటికీ.. వర్తమానం దయనీయం అన్నట్లుగా ఉంది దేవరకొండ పరిస్థితి. చారిత్రక ప్రాధాన్యం గల దేవరకొండకు పలు రంగాల్లో వివక్ష ఎదురవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం సబ్‌కలెక్టర్ హోదా వచ్చినప్పటికీ నేటికీ ఐఏఎస్ అధికారిని కేటాయించకపోవడంపై ప్రజల్లో నిరాశ నెలకొంది.

❐ మారుమూల గిరిజన ప్రాంతం దేవరకొండలో అత్యధికంగా గిరిజనులు, చెంచుగూడెంలో నిరుపేదలు నివసిస్తున్నారు. రెక్కాడితే గాని డొక్కాడని ప్రజలు.. అటు రాజధాని నగరం.. ఇటు జిల్లా కేంద్రానికి విసిరేసినట్లుగా ఉండే సుదూర ప్రాంతం ఇది.

❐ స్థానికంగా 200 పడకల స్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యధిక కాన్పులు, ఓపీ సంఖ్య రికార్డులో పేరుంది. అయినా జిల్లా మెడికల్ కళాశాల

దేవరకొండ ప్రాంతీయ ఆసుపత్రి

రావాల్సినప్పటికీ నేటికీ నోచుకోకపోవటంతో పేద ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

❐ ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు తెదేపా హయాంలో రాష్ట్రంలో కొత్త రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేసినప్పుడు సూర్యాపేట, దేవరకొండ డివిజన్ కేంద్రాలుగా నూతన డివిజన్లు ప్రకటించారు. కొన్నాళ్లకు సూర్యాపేట కేంద్రంగా రెవెన్యూ డివిజన్ కేంద్రం ఏర్పడినప్పటికీ దాదాపు ఐదారేళ్ల అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అప్పటి రెవెన్యూ శాఖ మంత్రి రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో దేవరకొండ రెవెన్యూ డివిజన్ ఏర్పడింది. ప్రస్తుతం సబ్‌కలెక్టర్ హోదా పరిస్థితి కూడా అలాగే ఉందని స్థానికులు వాపోతున్నారు.

❐ మిర్యాలగూడలో సబ్‌కలెక్టర్ ప్రారంభమై అక్కడ ఐఏఎస్ అధికారి విధుల్లో చేరినప్పటికీ దేవరకొండలో ఇంతవరకు ఐఏఎస్ అధికారిని కేటాయించలేదు. అంతేగాక రెవెన్యూ డివిజన్ కేంద్రం ఏర్పాటు, దశాబ్దకాలం గడుస్తున్నప్పటికీ నేటికీ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం ఏర్పాటు కాలేదు. నేటికీ ఆర్డీవో కార్యాలయం సొంత భవనం లేక రేకులషెడ్డులో చిన్నపాటి వర్షానికి ఇబ్బంది పడే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా పాలకులు దేవరకొండకు త్వరితగతిన సబ్‌కలెక్టర్ అధికారిని పంపాలని కోరుతున్నారు.

వృత్తి శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

నల్గొండ సంక్షేమం, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మైనారిటీలకు వివిధ రంగాలలో వృత్తి శిక్షణ ఇచ్చి ఉద్యోగ కల్పనకు ప్రభుత్వ, ప్రైవేట్ వృత్తి శిక్షణ సంస్థల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖాధికారి టి.విజయేందర్ తెలిపారు. ఐటీ, ఎడ్యుకేషన్, హెల్త్, అకౌంటింగ్, కన్‌స్ట్రక్షన్, వెటర్నరీ అండ్ డైరీ, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, హార్టికల్చర్, టూరిజం అండ్ హస్పటాలిటి, డ్రైవింగ్, ఎలక్ట్రానిక్స్, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్‌లలో వృత్తి శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ వృత్తి శిక్షణలు జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎన్ఎస్‌డీసీ, టాస్క్, ఈజీఎంఎం, మెప్మాతో గుర్తింపు అనుసంధానం అయి ఉండాలని, స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ లేదా డిపార్టుమెంట్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రెయినింగ్‌తో గుర్తింపు పొంది ఉండాలని సూచించారు. ఆసక్తి ఉన్న శిక్షణ సంస్థలు అక్టోబరు 5వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖాధికారి కార్యాలయంలో సమర్పించాలని కోరారు. వివరాలకు చరవాణి 94943 45471లో సంప్రదించాలని తెలిపారు.

రాష్ట్రస్థాయి జోడోలో ప్రతీక్‌గౌడ్‌కు రజతం

శాలిగౌరారం: మండలంలోని ఎన్‌జీ కొత్తపల్లికి చెందిన **పుట్ట ప్రతీక్‌గౌడ్** అండర్- 14 విభాగంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన జోడో పోటీల్లో రజత పతకం సాధించాడు. వరంగల్‌లో ఈ నెల 24, 25, 26 తేదీల్లో రాష్ట్ర స్థాయిలో పోటీల్లో పాల్గొని పతకం సాధించడంతో గ్రామస్థులు, తల్లిదండ్రులు అభినందించారు. ప్రతీక్ హుకీంపేటలోని తెలంగాణ వ్యాయామ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు.

సమోసాలు విక్రయిస్తుండగా.. కారు ఢీ

❐ విక్రయదారుడి దుర్మరణం

నార్కట్‌పల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో సమోసాలు విక్రయించే వ్యక్తి మృతి చెందిన ఘటన నెమ్మానిలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు... రామన్నపేట మండలంలోని జనంపల్లికి చెందిన చొప్పరి వెంకయ్య(55), నిత్యం సమోసాలు కొనుగోలు చేసి.. చిట్యాల, నార్కట్‌పల్లి, రామన్నపేట మండలాల్లోని గ్రామాల్లో సైకిల్‌పై తిరుగుతూ విక్రయిస్తుంటారు. ఈ క్రమంలో నార్కట్‌పల్లి మండలంలోని నెమ్మానిలో రోడ్డు సమీపంలో సైకిల్ నిలిపి సమోసాలు విక్రయిస్తుండగా అమ్మనబోలు వైపు వెళ్తున్న కారు వెంకయ్యను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన అక్కడిక్కడే మృతి చెందారు. మృతుడి భార్య లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు.

అసలే ఇరుకు ఆపై కొత్త ధాన్యం

హుజూర్‌నగర్‌లోని మిల్లుల్లో నిల్వ ఉన్న ధాన్యం

రెండేళ్ల నాటి వడ్లను తీసుకెళ్లని గుత్తేదారు
మిల్లులను వేధిస్తున్న స్థలం సమస్య

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే:

ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రస్తుత వానాకాలంలో వర్షాలు బాగా కురవడంతో వరి సాగు జోరందుకుంది. మరో వారం రోజుల్లో పంట చేతికి రానున్నందున కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే మిల్లుల్లో రెండేళ్ల నాటి యాసంగి ధాన్యం నిల్వ ఉంది. వాటిని తరలించకుంటే, స్థలం ఉండదని, ఇప్పుడు కొన్న వడ్లను తమకు కేటాయిస్తే ఎక్కడ నిల్వ చేయాలని మిల్లర్లు ప్రశ్నిస్తున్నారు.

అప్పుడేమైందంటే..?

రెండేళ్ల క్రితం యాసంగిలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యంలో 7,89,275 మెట్రిక్ టన్నులను విక్రయించాలని నిర్ణయించింది. మిల్లుల్లో నిల్వచేసిన వడ్లను అప్పుడే వేలం వేశారు. తక్కువ ధరకు గుత్తేదారుకు అప్పగించారనే ఆరోపణలతో ఆ వేలాన్ని రద్దుచేశారు. ఈ లోపు ఎన్నిక లొచ్చాయి. కొత్త ప్రభుత్వం కొలువుదీరాక ఈ సమస్య మళ్లీ తెరపైకి వచ్చింది. తొమ్మిది నెలల క్రితం తిరిగి వేలం వేశారు. ఆ వేలంలో ధాన్యాన్ని దక్కించుకున్న గుత్తేదారు 2,46,978 మెట్రిక్ టన్నులను మాత్రమే తీసుకెళ్లారు. ఇంకా 5,42,297 ఎంటీల వడ్లు ఉమ్మడి జిల్లాల్లోని మిల్లుల్లోనే ఉన్నాయి. వాటిని మూడు నెలల్లో తీసుకెళ్లాలని ప్రభుత్వం తాజాగా గుత్తేదారుకు గడువిచ్చింది. ఆ ధాన్యం బాగా చెడిపోవడంతో పరిహారంగా డబ్బు చెల్లించాలని గుత్తేదారు కోరుతున్నారు. ఒప్పుకున్న కొందరు మిల్లర్లు చెల్లించారు. చాలామంది తమకు సంబంధం లేదని, కొనుగోలు కేంద్రం నుంచి అలాగే వచ్చిందని చెబుతున్నారు. దీంతో గుత్తేదారు ఆ మిల్లుల నుంచి ధాన్యం తీసుకెళ్లడం లేదని తెలిసింది. మిల్లులో ఎక్కువ ధాన్యం ఉండటం వల్ల స్థలం సమస్య ఏర్పడుతోందని, కొత్త ధాన్యాన్ని ఎక్కడ నిల్వ చేయాలని మిల్లర్లు ప్రశ్నిస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో వేలం వేసిన ధాన్యం వివరాలు (మెట్రిక్ టన్నుల్లో)



అక్టోబరు నుంచి కొత్త ధాన్యం రాక..!

నల్గొండ జిల్లాలో అక్టోబరు మొదటి వారంలో ప్రస్తుత వానాకాలానికి సంబంధించిన కొత్త ధాన్యం వస్తుందని అధికారుల అంచనా వేశారు. సూర్యాపేట జిల్లాలో మూడో వారంలో వస్తుందని చెబుతున్నారు. ఆ లోపు మిల్లుల్లో నిల్వ చేసిన వేలం ధాన్యాన్ని ఖాళీ చేయించడం అంత సులభం కాదు. ప్రభుత్వం గుత్తేదారుకు మూడు నెలల గడువు ఇచ్చిన నేపథ్యంలో మిల్లర్లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ సమస్యను త్వరగా పరిష్కరించకుంటే రైతులు, ప్రభుత్వం, అధికారులు ఇబ్బంది పడాల్సి వస్తుంది.

పదవీ విరమణ శుభాకాంక్షలు

శ్రీ & శ్రీమతి బొడ్డు సురేందర్‌రావు (సైలయ్య) - లక్ష్మి
Executive Engineer
I&CAD Irrigation Div.No.7, Nalgonda
గత 37 సంవత్సరాలుగా వివిధ హోదాలలో, విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి, నీటిపారుదల శాఖలో ఉత్తమ ఇంజనీర్‌గా ఎంపికై, అందరి మన్ననలు పొంది, కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించిన మీరు నేడు ఉద్యోగ విరమణ చేయుచున్న సందర్భంగా శుభాకాంక్షలు. మీ భావిజీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షిస్తూ...
భార్య: లక్ష్మి
కుమారుడు - కోడలు: Er. పృథ్వీరాజ్ B.Tech - శ్రావణ M.Sc
కూతురు - అల్లుడు: Dr. పోలేపల్లి తేజస్వి MDS - Dr. ప్రవీణ్ MBBS
మనుమలు: వియాన్ ఆద్విక్, వివాన్, వివాన్, బంధుమిత్రులు

నమూనా ప్రకటన
బహిరంగ ప్రకటన
ఇందుమూలంగా అందరికీ తెలియజేయునది ఏమనగా నాక్రయింటుయగు శ్రీ.....ము.....నివాసంగా శ్రీ.....వారికి చెందివటువంటి గృహము ఇంటినెం. మరియు ఖాళీ జాగా, ఈ క్రింది హద్దులు గల ఉత్తరం: ఇతరుల ఖాళీ జాగా, దక్షిణం: 20 ఫీట్ల రోడ్డు, తూర్పు

యాదాద్రి మిగులు పనులపై దృష్టి

యాదగిరిగుట్ట, న్యూస్‌టుడే: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివృద్ధిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టిసారించారు. భక్తులకు వసతులు కల్పించడంతో పాటు భవిష్యత్తు



అవసరాలను తీర్చే కార్యాచరణతో కూడిన నివేదిక తయారు చేయాలని ఇటీవల ఆదేశించారు. గత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిలో మిగులు పనుల పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసేందుకు నివేదిక అందించాలని వైటీడీఏను ఆదేశించింది.

✦ ఆలయ బ్రహ్మోత్సవాల్లో పాల్గొనే తీర్థజనులకు స్వయంభువులైన పంచనారసింహుల గర్భాలయంపై 45 అడుగుల ఎత్తు గల కృష్ణశిల విమానం పసిడి రూపంలో దర్శనం ఇచ్చేలా సిద్ధం కానుంది. ఇందుకు వీలైనంత త్వరగా స్వర్ణ తాపడం పనులకు తెర తీసేందుకు సీఎం సూచనలతో దేవాదాయ శాఖ సంసిద్ధమైంది. దసరా రోజు అక్టోబరు 13న ఈ క్షేత్రానికి సీఎం రేవంత్‌రెడ్డి వచ్చి బంగారు విమానం రూపకల్పన, పనులకు శ్రీకారం చుట్టే అవకాశాలు ఉన్నాయి.

✦ ఈ ఆలయానికి ధర్మకర్తల మండలిని రెండేళ్ల కాల పరిమితి కోసం 2007లో అప్పటి ఉమ్మడి ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నాటి నుంచి ధర్మకర్తల నియామకం అటకెక్కించారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ఈ ఆలయానికి తితిదే లాంటి పాలకమండలి ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

3 నుంచి దేవీ నవరాత్రోత్సవాలు

యాదగిరిగుట్ట, న్యూస్‌టుడే: యాదాద్రి పుణ్యక్షేత్రం లోని శ్రీపర్వతవర్ధిని రామలింగేశ్వరస్వామి దేవాలయంలో అక్టోబరు 3వ తేదీ నుంచి శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్స

యాదాద్రి క్షేత్రంలో శివాలయం

వాలు జరగనున్నాయి. ఈ వేడుకల నిర్వహణకు కొండపై గల శివాలయాన్ని తీర్చి దిద్దుతున్నారని ఈవో భాస్కర్ రావు తెలిపారు. సప్తశతి పారాయణం, లక్ష కుంకుమార్చన క్రతువులు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు.

ఉత్సాహంగా రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు

వరంగల్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: హైదరాబాద్ క్రికెట్ సంఘం(హెచ్‌సీఏ) సహకారంతో వరంగల్ క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి అండర్-19 క్రికెట్ పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. ఆదివారం నగర శివారులోని మొగిలిచర్ల క్రికెట్ మైదానంలో వరంగల్, మెదక్ జట్లు పోటీ పడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న వరంగల్ జట్టు 49.2 ఓవర్లలో 219 పరుగులు చేసింది. జట్టులో వితేష్ 31 పరుగులు(3 వికెట్లు), రిషాంత్ 31 పరుగులు(3 వికెట్లు) తీశారు. ఛేదనకు దిగిన మెదక్ జట్టు 29.4 ఓవర్లలో 110 పరుగులకే ఆలౌట్ అయ్యింది. కోమటిపల్లి మైదానంలో జరిగిన మరో మ్యాచ్‌లో మహబూబ్‌నగర్, నల్గొండ జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న మహబూబ్‌నగర్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 186 పరుగులు చేసింది. జట్టులో ఓపెనర్ అబ్దుల్ రఫే 71 పరుగులతో రాణించాడు. ఛేదనలో బ్యాటింగ్‌కు దిగిన నల్గొండ జట్టు 32 ఓవర్లలో 98 పరుగులకే ఆలౌట్ అయ్యింది. పూల్ 'ఏ'లో లీగ్ పోటీల్లో మహబూబ్‌నగర్ ముందంజలో ఉందని వరంగల్ క్రికెట్ సంఘం కార్యదర్శి చాగింటి శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో వరంగల్ క్రికెట్ సంఘం అధ్యక్షుడు ప్రవీణ్‌గౌడ్ ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేటి మ్యాచ్‌లు: కోమటిపల్లి మైదానంలో వరంగల్ × నల్గొండ జట్లు, మొగిలిచర్లలో మహబూబ్‌నగర్ × మెదక్ జట్ల మ్యాచ్

బాల్యం.. పుస్తకానికి దూరం

నాంపల్లి, న్యూస్‌టుడే:

పుస్తకమనేది అక్షరాలతో పాటు మానవ సంబంధాలను తనలో అందంగా దాచుకున్న తరగ(తి)ని గని. పదాలతో పలకరిస్తూ.. ప్రపంచాన్ని మన కళ్ల ముందు సాక్షాత్కరిస్తుంది. కథలు..కామిక్‌లు.. ఇలా దేనిపై చిన్నారికి ఆసక్తి ఉంటే తల్లిదండ్రులు దానికి సంబంధించి ఓ పుస్తకాన్ని వారి ముందు ఉంచండి. మనిషి తన జీవన గమనాన్ని మార్చుకోవడానికి పుస్తకానికి మించిన సాధనం మరొకటి లేదని వారికి అర్థమయ్యేలా వివరించండి. ఆధునిక సమాజంలో నేటి తరాన్ని పుస్తక పఠనానికి దగ్గర చేయండి. అదే సమాజానికి మీరిచ్చే విలువైన కానుక.

కారణాలు ఇవీ..

❖ తల్లిదండ్రులు పుస్తకాలు చదివేలా ప్రోత్సహించక పోవడం. చరవాణి, కంప్యూటర్ ఆటలు, సినిమాలు, సామాజిక మాధ్యమాలకు అలవాటు పడటం.

❖ సరైన పుస్తకాన్ని పిల్లలు ఎంపిక చేసుకోకపోవడం.చదవడంలో పిల్లలకున్న ఇబ్బందులు తల్లిదండ్రులు గుర్తించకపోవడం.

❖ ఆటలపైనే అమితాసక్తి ఉండటం. ఒక చోట నిశ్చింతగా కూర్చోలేకపోవడం.

చరవాణి, టెలివిజన్‌పై పిల్లల ఆసక్తి..

నేటి చిన్నారులు టీవీలు, చరవాణులకు అతుక్కుపోయి కామిక్ కథలు, హింసను ప్రేరేపించే దృశ్యాలను ఎక్కువగా చూస్తున్నారు. పలు ఆంగ్ల చిత్రాల సన్నివేశాలకూ ప్రభావితమైన వారున్నారు. అదే పనిగా చరవాణికి అతుక్కుపోయి పుస్తకం పట్టని వారే ఎక్కువగా ఉన్నారు. ఇలాంటి అలవాట్లు ఉన్న చిన్నారుల గుండె వేగం గణనీయంగా పెరిగిందని ఇటీవల ఓ సర్వేలో వెల్లడైంది. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలను ఆసక్తి ఉన్న పుస్తకాల పఠనం వైపు మళ్లించాల్సిన ఆవశ్యకతను తల్లిదండ్రులు గుర్తించాలి.

ఉమ్మడి జిల్లాలోని కొన్ని పాఠశాలల్లో 100 మంది పిల్లలతో 'న్యూస్‌టుడే' బృందం మాట్లాడగా ఇలా..

పాఠ్యాంశాలు కాకుండా వేరే పుస్తకాలు చదివే అలవాటు ఉందా?



అలవాటు లేదు
చదువుతాం

జేబు ఖర్చులు దేని కోసం వినియోగిస్తారు?

ఆహార పదార్థాలు, ఇతర ఖర్చులకు
నచ్చిన పుస్తకాలు కొంటాం

వినోదం, కాలక్షేపం కోసం ఏం చేస్తుంటారు?

చరవాణి వినియోగం
ఆటలు
పుస్తక పఠనం

బహుమతిగా ఇవ్వాలి..

పిల్లలకు చిన్ననాటి నుంచే పుస్తక పఠనం అలవాటు చేయాలి. ఏదైనా సందర్భం వస్తే పుస్తకాలు బహుమతిగా ఇచ్చి పఠనంపై దృష్టి మరల్చేలా చూడాలి. చందమామా, బాలమిత్ర, బొమ్మరిల్లు లాంటి కథల పుస్తకాలు చదివేలా ప్రోత్సహించాలి. వాటిలోని నీతిని వారికి వివరించాలి. అప్పుడప్పుడు గ్రంథాలయాలకు తీసుకెళ్లి పాఠకుల ఆసక్తిని గమనింపజేయాలి. మంచి పుస్తకాల గురించి పిల్లలతో విస్తృతంగా చర్చించాలి. ఇంటి ప్రధాన హాల్లో, పిల్లల గదిలో పుస్తకాలు ఉండేలా చూడాలి. పుట్టిన రోజు నాడు ఓ మంచి పుస్తకం ఇవ్వాలి. ఇంటిలో ఓ చిన్న పాటి గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలి.

పుస్తక పఠనంతో లాభాలు

బోయపల్లి రాంశెట్టి, విశ్రాంత ప్రధానాచార్యులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, నాంపల్లి

పుస్తక పఠనంతో విద్యార్థులతో పాటు పెద్దలకు చాలా లాభాలున్నాయి. ఉన్నత వ్యక్తిత్వంతో పాటు సానుకూల దృక్పథం అలవడుతుంది. స్వయం ప్రేరణ, క్రమశిక్షణ, సామాజిక నైపుణ్యాలు మనిషిని ఉన్నతంగా తీర్చిదిద్దుతాయి. సందర్భమేదైనా పిల్లలకు మంచి పుస్తకాలు బహుమతిగా ఇవ్వడం వారి భవిష్యత్తుకు బాటలు వేయడంలో భాగమనే విషయం మరువొద్దు.

పట్టుదలతో..ఓ ప్రణాళికతో..

టాస్క్ శిక్షణ సద్వినియోగం చేసుకుంటున్న డిగ్రీ విద్యార్థులు

నల్గొండ టౌన్, న్యూస్‌టుడే: కలల కొలువు సాధించాలని యువత భావిస్తుంటే.. దానికి తగ్గట్టు నైపుణ్యాలు ఉండాల్సిందేనని కంపెనీల యాజమాన్యాలు ఆకాంక్షిస్తున్నాయి. ఈ రోజుల్లో చదువు పూర్తవగానే ఉద్యోగం రావడం అంత సులువేం కాదు. అందుకు ప్రతి విద్యార్థికి ఉద్యోగ నైపుణ్యాలు అవసరం. ఈ నేపథ్యంలో విద్యార్థులకు నైపుణ్యాల పెంపుదలే లక్ష్యంగా ప్రభుత్వం ఐటీశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్)ను ఏర్పాటు చేసింది.

టాస్క్ శిక్షణలో డిగ్రీ విద్యార్థులు

✦ టాస్క్ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులకు నైపుణ్యాల శిక్షణను ఇస్తున్నారు. ప్రధానంగా విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్, ఆంగ్ల భాష పరిజ్ఞానం, భావవ్యక్తీకరణ సామర్థ్యాలు, ఇంటర్వ్యూలను ఎదుర్కొనేలా మనోధైర్యం, వ్యక్తిగత సామర్థ్యాలు, బృందాన్ని నడిపించగల నైపుణ్యం, సాంకేతిక, విజ్ఞాన అంశాలను నేర్పిస్తున్నారు.

✦ ఇటీవల నల్గొండ జిల్లా కేంద్రంలోని ఐటీ టవర్‌లో టాస్క్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు డిగ్రీ విద్యార్థులకు ఆయా అంశాల్లో తర్ఫీదు ఇచ్చారు. ఇందులో ఆయా కళాశాలలకు చెందిన విద్యార్థులు శిక్షణలో పాల్గొన్నారు. ఉద్యోగాల సాధన కోసం టాస్క్ శిక్షణ పొందుతున్న జిల్లా కేంద్రంలోని పలు కళాశాలల విద్యార్థులను 'న్యూస్‌టుడే' పలకరించింది.

ఉద్యోగ సాధనకు శిక్షణ

– అఖిల, కాకతీయ డిగ్రీ కళాశాల, నల్గొండ

బీకాం తృతీయ సంవత్సరం చదువుతున్నా. ఉద్యోగ మేళాలో సత్తా చాటాలనే లక్ష్యంతో ప్రస్తుతం టాస్క్ శిక్షణ తీసుకుంటున్నా. కళాశాలలో ఎప్పటికప్పుడు నిర్వహించే టాస్క్ శిక్షణ తరగతుల ద్వారా వ్యక్తిత్వ వికాసం, ఆంగ్ల భాషపై పట్టు, ఇంటర్వ్యూ స్కిల్స్‌పై పట్టు పెంచుకున్నా.

చదువుతున్న కళాశాలలోనే..

– పూజిత, నీలగిరి డిగ్రీ కళాశాల, నల్గొండ

బీజడ్‌సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నా. డిగ్రీలో చేరగానే ఆన్‌లైన్‌లో టాస్క్ సభ్యత్వం తీసుకున్నా. తద్వారా విద్యా సంవత్సరం ముగిసే వరకు శిక్షణ తీసుకునే అవకాశం లభించింది. చదువుకునే చోటే భవితను మార్చే శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణ ద్వారా భావ వ్యక్తీకరణ సామర్థ్యాలు, ఇంటర్వ్యూలను సమర్థంగా ఎదుర్కోవడం, సమస్య- పరిష్కార నైపుణ్యాలు, క్యాంపస్ టు కార్పొరేట్ స్కిల్స్‌పై పట్టు సాధించాను.

ఆంగ్ల భాషపై పట్టు

– నిఖిత, బీకాం తృతీయ సంవత్సరం

టాస్క్ శిక్షణ ద్వారా ఆంగ్ల భాషపై పట్టు సాధించాను. ఇంటర్వ్యూలను ఎలా ఎదుర్కోవాలి, బృంద చర్చలు, కమ్యూనికేషన్ స్కిల్స్ పట్టు సాధించా. టాస్క్ ఆధ్వర్యంలో నల్గొండ ఐటీ టవర్‌లో ఎప్పటికప్పుడు నిర్వహించే శిక్షణలో పాల్గొంటున్నాం. కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహించే శిక్షణ తరగతులు మాలో ఉద్యోగాలు సాధించగలమనే ధైర్యాన్ని నింపుతున్నాయి.

రాజస్థాన్ పల్లెటూరులా వేసిన సెట్

దండుమల్కాపురంలో.. రాజస్థాన్ సెట్

చౌటుప్పల్‌గ్రామీణం, న్యూస్‌టుడే: ఎడారి ప్రాంతం.. రాజస్థాన్‌లోని పల్లెటూరును తలపించేలా వేసిన సినిమా సెట్ ఆకట్టుకుంటోంది. ఇది యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని పారిశ్రామిక పార్కు పక్కనే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని ఆనుకొని వేశారు. అగ్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ సినిమా చిత్రీకరణ కోసం ఇరవై రోజుల క్రితమే ఏర్పాటు చేయగా.. ఐదు రోజుల పాటు సినిమా చిత్రీకరించారు. హీరోగా బాలకృష్ణ, హీరోయిన్‌గా ప్రగ్యా జైస్వాల్ నటిస్తుండగా.. కె.ఎస్.రవీంద్ర(బాబీ) దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే హీరో, హీరోయిన్‌లపై పలు కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. అక్టోబరు మొదటి వారంలో షూటింగ్ పునఃప్రారంభం కానుంది.

సరకులను విక్రయించే కొట్టు

నటుల కోసం వేసిన గృహాలు..

పేద ఖైదీల జామీనుకు వెసులుబాటు

నల్గొండ అర్బన్, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో క్షణికావేశంలో చిన్నపాటి తప్పులు చేసి జైలు పాలై విడుదల కోసం అనుమతి వచ్చినా ఆర్థిక స్థోమత లేక జామీను ఇచ్చే వారు లేక జైళ్లలో మగ్గుతున్న పేద ఖైదీలకు సర్వోన్నత న్యాయస్థానం ఇటీవల ప్రత్యేక వెసులు బాటు కల్పించింది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో సర్వోన్నత న్యాయస్థానం తీసుకొచ్చిన జీవోను జిల్లాలో ప్రత్యేక సమావేశం ద్వారా అమలు చేస్తున్నారు. జైళ్ల శాఖ జిల్లా స్థాయి సాధికార కమిటీలో కలెక్టర్ ఛైర్మన్‌గా, జిల్లా జైలు సూపరింటెండెంట్ కన్వీనర్, జిల్లా ప్రొహిబిషన్ అధికారి, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, ఒక న్యాయమూర్తితో పాటు ఎస్పీ కమిటీలో సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ గత నెల 18 నుంచి జిల్లాలో అమల్లోకి వచ్చింది. ఈ పథకం మార్గదర్శకాల్లో అవినీతి నిరోధక చట్టం, మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద నిర్దిష్ట నేరాలకు పాల్పడిన వ్యక్తులతో పాటు జాతీయ భద్రత, వరకట్న వేధింపులు, అత్యాచారాలు, హత్యలు, మానవ అక్రమ రవాణా, పోక్సో, మాదక ద్రవ్యాలు వంటి క్రూరమైన నేరాలకు పాల్పడే వ్యక్తులకు ఈ పథకం వర్తించదు. నల్గొండ జిల్లా జైలుతో పాటు దేవరకొండ, మిర్యాలగూడ, హుజూర్‌నగర్, సూర్యాపేట, భువనగిరి సబ్ జైళ్లలో ప్రస్తుతం 270 మంది వరకు ఖైదీలు ఉన్నారు. వారిలో చిన్న చిన్న నేరాలు (పెట్టీ కేసులు) చేసి జైలుకు వెళ్లి జామీను తీసుకోవడానికి ఆర్థిక స్థోమత లేనివారు ప్రస్తుతం పది మంది లోపు ఉన్నట్లు తెలుస్తోంది. వీరికి ఆయా జిల్లాల కమిటీ ద్వారా జామీను ఇప్పించే ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం.

స్వర్ణగిరికి అనతికాలంలోనే ప్రాచుర్యం

భువనగిరి, న్యూస్‌టుడే: స్వర్ణగిరి శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయం అనతికాలంలోనే దేశంలోనే ప్రసిద్ధి క్షేత్రంగా పేరు ప్రఖ్యాతలు గడించిందని హాస్యబ్రహ్మ, సీనియర్ జర్నలిస్టు శంకరనారాయణ అన్నారు. శ్రీ రాగ రమ్య సాంస్కృతిక, సామాజిక సంస్థ ఆధ్వర్యంలో స్వర్ణగిరి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన సంగీత నృత్య నీరాజనం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆధ్యాత్మికతను చాటడంతోపాటు మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకు స్వర్ణగిరి క్షేత్రం వేదికగా నిలిచిందన్నారు. శ్రీ రాగ రమ్య సాంస్కృతిక, సామాజిక సంస్థ పలు పర్యాయాలు కనువిందు చేసే కార్యక్రమాలు నిర్వహించినందుకు నిర్వాహకులు రమ్యను అభినందించారు. కార్యక్రమంలో ఆలయ ప్రాజెక్టు డైరెక్టర్ పతంజలి, శ్రీ రాగ రమ్య సాంస్కృతిక, సామాజిక సంస్థ నిర్వాహకురాలు రమ్య పాల్గొన్నారు. కళా గురువులు కృష్ణప్రియ కళ్యాణి, ప్రశాంతి, జయలక్ష్మి, విశాల్, మాధురి, యోగేశ్ శిష్య బృందాలు నృత్య ప్రదర్శనలు ఇచ్చాయి.

స్వర్ణగిరి వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీ రాగ రమ్య సాంస్కృతిక, సామాజిక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సాంస్కృతికోత్సవంలో మాట్లాడుతున్న హాస్యావధాని శంకరనారాయణ

ఆటో, కారు ఢీ.. వృద్ధురాలి మృతి

నిడమనూరు, న్యూస్‌టుడే: వేగంగా వచ్చిన ఓ గుర్తుతెలియని కారు.. ఆటోను ఢీకొట్టడంతో ఓ వృద్ధురాలికి తీవ్రగాయాలై మృతిచెందిన ఘటన నిడమనూరు మండల పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. ప్రత్యక్షసాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నారమ్మగూడేనికి చెందిన **గడ్డం సుబ్బమ్మ(60)** పని నిమిత్తం మిర్యాలగూడ వెళ్లి తిరిగి ఆటోలో ఇంటికి వస్తోంది. ఆటో మరో అర్ధగంటైతే గ్రామానికి చేరుకునే అవకాశం ఉండేది. ఆటో ముదిమాణిక్యం కాలువ వద్ద ఉన్న మూలమలుపు వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో ముందు భాగంలో కూర్చున్న సుబ్బమ్మకు కాలు రెండు చోట్ల విరగటంతో పాటు తలకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకుని అక్కడికి వచ్చిన ఆమె కుటుంబసభ్యులు మిర్యాలగూడ ప్రాంతీయాసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం నార్కెట్‌పల్లి కామినేని ఆసుపత్రికి తరలిస్తుండగానే మార్గమధ్యలో చనిపోయినట్లు ఆమె బంధువులు తెలిపారు.

స్వాతంత్ర్య పోరాట యోధుడు రాధాకృష్ణ కన్నుమూత

చిట్యాల, న్యూస్‌టుడే: తాళ్లవెల్లంల గ్రామానికి చెందిన స్వాతంత్ర్య పోరాట యోధుడు కొండవీటి రాధాకృష్ణ(92) ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ కన్నుమూశారు. అనారోగ్యంతో వారం రోజుల క్రితం ఆసుపత్రిలో చేరిన ఆయన వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఆదివారం తుదిశ్వాస విడిచారు. కొన్నేళ్ల క్రితం రాధాకృష్ణ కుటుంబంతో వెళ్లి హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. తన 14వ ఏటనే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో రజాకార్లకు వ్యతిరేకంగా తుపాకీ పట్టి ఉద్యమించారు. ఎంఏ, ఎంఈడీ, ఎల్‌ఎల్‌బీ పూర్తి చేసి, ఉపాధ్యాయుడిగా తన ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించి, డీఈవో స్థాయికి వెళ్లారు. ఆయనకు ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. గ్రామంలో యువత కోసం 'నవ యుగ చైతన్య గ్రంథాలయం' ఏర్పాటు కోసం రూ.లక్ష పైచిలుకు వెచ్చించారు. అమెరికా నుంచి పెద్ద కుమారుడు, మనవళ్లు, మనవరాళ్లు, కుటుంబ సభ్యులు రావాల్సి ఉన్నందున అంత్యక్రియలు సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించాలని నిర్ణయించినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

కొండవీటి రాధాకృష్ణ

బాలుడు, బాబాయ్‌ని బలిగొన్న అతివేగం

కొండమల్లేపల్లి, న్యూస్‌టుడే: ఆ బాలుడికి బాబాయ్ అంటే చాలా ప్రేమ. బాబాయ్‌కి కూడా అంతే అభిమానం. ఇద్దరూ కలిసి బంధువుల ఇంటికి వెళ్తుండగా జరిగిన ప్రమాదంలో బాబాయ్, అబ్బాయ్‌లు ఇద్దరూ మృతిచెందిన దుర్ఘటన ఆదివారం నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండలం చెన్నారం గేట్ మలుపు వద్ద చోటుచేసుకుంది. ఎస్సై రాంమూర్తి, మృతుల బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇదే జిల్లాకు చెందిన నేరెడుగొమ్ము మండలం బుగ్గతండాకు చెందిన లోటావత్ భీముడు(23), అతని అన్న కుమారుడు వెంకటేష్(8) కలిసి ఆదివారం ఉదయం ద్విచక్రవాహనంపై నాంపల్లి మండలం రేఖ్యతండాలో గల బంధువుల ఇంటికి వెళ్తున్నారు. హైదరాబాద్-సాగర్ రాష్ట్ర రహదారిలో మండలంలో చెన్నారం గేట్ మలుపు వద్ద రాజధాని నుంచి ఐదుగురు విద్యార్థులు కారులో చీరాలకు వెళ్తూ అతివేగంతో ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో వెంకటేష్ అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్రంగా గాయపడ్డ భీముడిని దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించారు. మృతదేహాలను మరణోత్తర పరీక్షల నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించామని పోలీసులు తెలిపారు.

లోటావత్ భీముడు

లోటావత్ వెంకటేష్

మద్యం మత్తే ప్రమాదానికి కారణం

ఆదివారం సెలవు కావడంతో బీటెక్ చదువుతున్న ఐదుగురు యువకులు ఉత్సాహంగా గడిపేందుకు చీరాల బీచ్‌కు వెళ్తున్నామని విచారణలో తెలిపినట్లు ఎస్సై పేర్కొన్నారు. వారిలో ముగ్గురు మద్యం మత్తులో ఉండటమే కాకుండా వేగంగా నడపడం, మలుపు కావడంతో కారు పూర్తిగా అదుపు తప్పి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టినట్లు తెలిపారు. ప్రమాదానికి కారణమైన కారు, అందులో ఉన్న ఐదుగురిని అదుపులోకి తీసుకొని.. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

సెలవు లేకుంటే బతికేవారు

భీముడు చేపల వేటతో పాటు మెకానిక్‌గా పని చేస్తుండగా, బాలుడు వెంకటేష్ రెండో తరగతి చదువుతున్నాడు. ఆదివారం సెలవు కావడంతో ఇద్దరూ కలిసి బంధువుల ఇంటికి బయలుదేరారు. సెలవు లేకుంటే వెళ్లే వారు కారని మృతుల తల్లిదండ్రులు, బంధువులు బోరున విలపించడం చూపరులను కంటతడి పెట్టించింది.

ఐస్.. మల్లన్న..!

చౌటుప్పల్‌లో ఐస్‌క్రీమ్‌లు అమ్ముతున్న బాతరాజు మల్లేశ్ అలియాస్ మల్లన్న

చౌటుప్పల్, న్యూస్‌టుడే: ఈయన.. 1998లో రెండు చక్రాల బండిని తోసుకుంటూ గల్లిగల్లీకి తిరిగి ఐస్‌క్రీమ్‌లు అమ్మడం ప్రారంభించాడు. 2007లో మూడు చక్రాల బండిగా మార్చి ఊళ్లలో తిరిగి అమ్మేవాడు. 2024లో ఆటోను ఐస్‌క్రీమ్ దుకాణంగా మార్చి ఆరు మండలాల్లో రోజుకు 12 నుంచి 16 గంటలు తిరుగుతూ వ్యాపారం చేస్తున్నాడు. కాలమేదైనా 26 ఏళ్లలో ఒక్క రోజైనా ఇంట్లో విశ్రాంతి తీసుకుంది లేదు. ఇన్నేళ్లలో జ్వరం, జలుబు, దగ్గుతో బాధపడింది లేదు. సినీనటుడు నందమూరి బాలకృష్ణకు వీరాభిమాని. సినిమా విడుదలైందంటే ఐస్‌క్రీమ్ బండితో సహా వెళ్తుంటాడు. పనినే దైవంగా.. మల్లన్నస్వామికి భక్తుడిగా.. ఎప్పుడు భుజంపై ఆ దేవుడి గుర్తుగా పసుపు రంగు కండువా ధరించే ఈయన పేరు.. బాతరాజు మల్లేశ్ అలియాస్ ఐస్‌క్రీమ్ మల్లన్న.

మల్లన్న జీవన ప్రస్థానం ఆయన మాటల్లోనే..

మాది సుంకెనపల్లి గ్రామం. 1974లో జన్మించా. మా ఊళ్లో అయిదో తరగతి వరకు చదివా. రోజూ మూడు కిలోమీటర్లు కాలినడకన గుండ్రాంపల్లికి వెళ్లి ఆరు నుంచి పదో తరగతి వరకు విద్యనభ్యసించా. పదిలో ఉత్తీర్ణుడ్ని కాకపోవడంతో చదువు ఆగిపోయింది. 1991లో హైదరాబాద్‌కు వెళ్లి సుల్తాన్‌బజార్, ఆబిడ్స్, మలక్‌పేటల్లోని మిఠాయి దుకాణాల్లో, కేఫ్‌లలో పని చేశా. అప్పుడే సినీనటుడు నందమూరి బాలకృష్ణపై అభిమానం ఏర్పడింది. ఆయన సినిమా విడుదలైందంటే ఆర్టిసీ చౌరస్తాలోని టాకీస్‌ల ఎదుట భారీ కటౌట్లు కట్టేవాడ్ని.

కరోనా రావడంతో ప్రజలు ఐస్‌క్రీమ్‌లు, తినుబండారాలను తినడం తగ్గింది. దీంతో పేరున్న కంపెనీ ఐస్‌క్రీమ్‌లు మాత్రమే అమ్మేందుకు నిర్ణయించుకుని వాయిదా పద్ధతిలో నెలకు రూ.12 వేలు చెల్లించేలా 9 నెలల క్రితం రూ.3.40లక్షలతో ఆటో కొన్నా. రూ.లక్షతో ప్రత్యేకంగా వాహనాన్ని తయారు చేయించా. రూ.1.20 లక్షలతో ఫ్రిజ్ ఏర్పాటు చేయించా. దీనిపై చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం, మునుగోడు, భూదాన్ పోచంపల్లి, వలిగొండ, నార్కట్‌పల్లి మండలాల్లో ఎక్కడ జాతరలు, పండగలు, విందులున్నా అక్కడికెళ్లి ఐస్‌క్రీమ్‌లు అమ్ముతున్నా. మధ్యాహ్నం నుంచి రాత్రి ఒంటి గంట వరకు పంతంగి టోల్‌ప్లాజా వద్ద బండి ఉంటుంది. కార్లలో, ట్రావెల్స్ బస్సుల్లో వెళ్లేవాళ్లు నా వద్ద ఐస్‌క్రీమ్‌లు కొంటుంటారు. పిల్లలకు, వృద్ధులకు ఉచితంగా ఇస్తుంటా.

పెట్టేవాడ్ని.

✤ 24 ఏళ్ల వయసులో చిన్నకొండూరుకు చెందిన మేనమామ బిడ్డ భాగ్యమ్మతో పెళ్లయింది. హైదరాబాద్‌కు వెళ్లడం మానుకుని రూ.5వేలు పెట్టుబడితో చౌటుప్పల్‌లో పర్వతం యాదగిరి వద్ద రెండుచక్రాల బండి తీసుకుని ఎండాకాలంలో పాలు, సేమ్యా ఐస్‌క్రీమ్ అమ్మేవాడిని. వానాకాలం, చలికాలాల్లో క్రీమ్ తయారు చేసి బుర్రల్లో పెట్టి ఉదయం 10 నుంచి రాత్రి 8 గంటల వరకు అమ్మి ఇంటికెళ్లేవాడ్ని. తర్వాత మూడుచక్రాల బండి తెచ్చా. దాన్ని తొక్కుకుంటూ 2018వరకు నల్గొండ క్లాసిక్ కంపెనీ నుంచి తెచ్చిన చాకోబార్, కప్పు, కుల్ఫీ, కోన్‌లు రాత్రి వరకు అమ్మేవాడ్ని.

EENADU eClassifieds

BUSINESS SERVICES

కన్సల్టెన్సీ కాదు VIP ఐబ్రో, పెద్దవాళ్లని చూసుకోవడానికి స్త్రీ/పు॥ ఆయా, నర్సులు, వంటవాడు, RMP & డాక్టర్స్ కావలెను. ఱీ

నల్గొండ

• నల్గొండ • మునుగోడు • నకిరేకల్

పుర ప్రత్యేక సమావేశానికి ఏర్పాట్లు

నకిరేకల్, న్యూస్‌టుడే: నకిరేకల్ పురపాలక సంఘం ఛైర్మన్ స్థానానికి అక్టోబరు 3న ఎన్నిక నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఛైర్మన్ ఎన్నిక కోసం నిర్వహించే పుర ప్రత్యేక సమావేశానికి హాజరు కావాలని పురపాలికలోని 20 మంది వార్డు కౌన్సిలర్లకు నల్గొండ ఆర్డీవో నుంచి నోటీసులు అందాయి. నకిరేకల్ పుర ఛైర్మన్‌గా ఉన్న రాచకొండ శ్రీనివాస్ (భారాస)పై ఆగస్టు 12న కౌన్సిలర్లు 16 మంది పెట్టిన అవిశ్వాసం నెగ్గడంతో ఆయన ఛైర్మన్ పదవి కోల్పోయారు. వైస్ ఛైర్ పర్సన్‌గా ఉన్న మురారిశెట్టి ఉమారాణికి ఛైర్మన్ విధులను జిల్లా కలెక్టర్ అప్పగించిన విషయం తెలిసిందే. గురువారం ఉదయం 11 గంటలకు ఛైర్మన్ ఎన్నిక నిర్వహించాలని ఈ నెల 21న రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించడంతో అధికారులు ఆ దిశగా ఏర్పాట్లు చేస్తున్నారు.

ముస్లింల అభ్యున్నతికి పథకాలు కావాలి

నీలగిరి, న్యూస్‌టుడే: ముస్లింల అభ్యున్నతి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలు అమలు చేయాలని ఉమ్రా ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఇదారే ఇక మత్‌ఖాన మందిరంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
80085 52710, 80085 66199
8008574421, 80085 74385

నల్గొండ జిల్లా పరిషత్తు, న్యూస్‌టుడే:

? పట్టణంలోని మారుతి నగర్‌లో అంతర్గత రోడ్లు, కాల్వలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. రోడ్లు నిర్మించాలి. – ఆనంద్ కుమార్, నల్గొండ.

✔ స్థానిక కౌన్సిలర్ ప్రతిపాదనల మేరకు కౌన్సిల్ నిర్ణయం తీసుకుంటుంది.
– ప్రవీణ్‌కుమార్, ఏఈ, నల్గొండ పురపాలిక.

పరికరాలు ఇవ్వక... ఇబ్బందులు తప్పక



ముషంపల్లిలో ఆన్ ఆఫ్ పరికరాలు లేని నియంత్రిక

నల్గొండ గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖ అధికారుల నిర్లక్ష్యం రైతుల పాలిట శాపంగా మారింది. సేద్యం చేసే రైతులు మోటార్లపై ఆధారపడతారు. విద్యుత్తు నియంత్రికలు గ్రామాల్లో ఏర్పాటు చేసినప్పుడు పూర్తి స్థాయిలో వాటి పరికరాలు ఇవ్వక పోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. నియంత్రికలు గ్రామాల్లో పెట్టిన సందర్భంలో ఆన్ ఆఫ్ పరికరాలు ఏర్పాటు చేయడం లేదు. దీంతో నియంత్రికపై ఫీజులు పోతే వాటిని వేయాలంటే ఉపకేంద్రంలో ఫీడర్ ఆఫ్ చేస్తేనే నియంత్రిక ఎక్కి ఫీజు వేయాలి. ఉపకేంద్రం వారు ఫీడర్ ఆఫ్ చేయకుండా కాలయాపన చేస్తున్నారు. దీంతో ఆ నియంత్రిక పరిధిలో మోటార్లు నడవక పైర్లు ఎండిపోయి రైతులు నష్టపోతున్నారు. నల్గొండ మండలం ముషంపల్లి, వెల్గుపల్లి, అన్నారెడ్డిగూడ, గుట్టకింది అన్నారంలో 52 నియంత్రికలకు ఆన్ ఆఫ్ పరికరాలు లేవు. నియంత్రికలు బిగించే సమయంలోనే వాటికి సంబంధిత శాఖ అధికారులు ఇస్తారు.. కానీ వాటిని సిబ్బంది బిగించకుండా సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో ఫీజులు పోయినప్పుడు వేయాల్సిన విద్యుత్తు సిబ్బంది గ్రామాల్లో అందుబాటులో ఉండటం లేదు. దీంతో రైతులు నష్టపోతున్నారు. ఇప్పటికైనా పరికరాలు లేని వాటికి వెంటనే బిగించాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయమై విద్యుత్తు శాఖ ఏఈ శ్రీనివాస్‌ను వివరణ కోరగా గతంలోనే ఆ నియంత్రిలు బిగించారు. దీనిపై ఉన్నత స్థాయి అధికారులకు తెలిపి సమస్య పరిష్కరిస్తా.

పొలాలు ఎండుతున్నాయి:

ఆగయ్య ముషంపల్లి, రైతు

నియంత్రికలకు ఆన్‌ఆఫ్ పరికరాలు బిగించ లేదు. ఫీజులు పోతే ఉపకేంద్రంలో ఫీడర్ ఆఫ్ చేస్తేనే ఫీజులు వేయాల్సి ఉంటుంది. రైతులు ఫోన్ చేసినా... స్వయంగా వెళ్లినా స్పందించడం లేదు. పొలాలు ఎండిపోయే పరిస్థితి ఉంది.

నియంత్రికలకు పరికరాలు బిగించాలి:

యాదయ్య ముషంపల్లి, రైతు

నియంత్రికలకు ఆన్‌ఆఫ్ పరికరాలు ఎందుకు బిగించలేదు. నియంత్రికల కోసం పూర్తి స్థాయి డీడీలు కట్టించుకుంటున్న అధికారులు పూర్తి స్థాయి పరికరాలు బిగించాలి. దీనిపై ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేయాలి.

విద్యుత్తు శాఖ స్పందించడం లేదు:

నర్సిరెడ్డి ముషంపల్లి, రైతు

ఆన్‌ఆఫ్ పరికరాలు నియంత్రికలకు లేవు అనే విషయం విద్యుత్తు ఏఈకి తెలుసు. ఫీజు పోతే ఉపకేంద్రంలో ఫీడర్ ఆఫ్ చేయించి విద్యుత్తు సిబ్బంది వెంటనే వచ్చి ఫీజు వేస్తే మోటార్లు సక్రమంగా నడుస్తాయి. విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వీడాలి.

సభ్యత్వ నమోదులో ముందంజ: సుకన్య

నకిరేకల్, న్యూస్‌టుడే: సభ్యత్వ నమోదులో ఉమ్మడి నల్గొండ జిల్లా ముందంజలో ఉందని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల సుకన్య చెప్పారు. నకిరేకల్ పురపాలికలోని 18వ వార్డులో మహిళా కాంగ్రెస్ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆదివారం మాట్లాడారు. పుర కౌన్సిలర్ డైద స్వప్న, మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

నకిరేకల్: డిజిటల్ సభ్యత్వాలు నమోదు చేస్తున్న మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల సుకన్య, కౌన్సిలర్ డైద స్వప్న

ఖాతాదారులకు మెరుగైన సేవలు

బ్యాంకు సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్మన్ సంగం రామకృష్ణ

నల్గొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఖాతాదారులకు మెరుగైన సేవ లందిస్తూ సంఘమిత్ర కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లాభాల బాటలో ఉందని బ్యాంక్ వ్యవస్థాపక ఛైర్మన్ సంగం రామకృష్ణ తెలిపారు. నల్గొండలో ఆదివారం జరిగిన 52వ బ్యాంక్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. 1035 మంది వాటాదారులతో రూ.145.61 లక్షల వాటా ధనం ఉందన్నారు. 2983 మంది డిపాజిట్‌దారులతో రూ.79.52 కోట్లు సేకరించినట్లు వివరించారు. 40,844 మంది పొదుపు, కరెంట్ ఖాతాదారులతో రూ.16.52 నిల్వలు ఉన్నట్లు తెలిపారు. 4374 మందికి వివిధ రకాల రుణాలు రూ.68.75 ఇచ్చామన్నారు. పెట్టుబడులు రూ.18.38 కోట్లు, లాభాల రూ.1.71 కోట్లతో బ్యాంక్ అభివృద్ధి పైపు పురోగమిస్తుందని పేర్కొన్నారు. బ్యాంక్ వాటాదారులు వరుసగా రెండు సార్లు సమావేశాలకు రానట్లయితే పేరు తొలగించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ జ్యోతి, వైస్ ఛైర్మన్‌లు సన్ని దానం చక్రపాణి, మహ్మద్ షరీఫ్, డైరెక్టర్లు పున్న చండికేశ్వర్, భిక్షం, వెంకటేశ్వర్లు, అంజిరెడ్డి, భిక్షం రెడ్డి, లక్ష్మినర్సు, పద్మ, భవాని, చంద్రశేఖర్, బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం



నకిరేకల్: జడ్పీ ఉన్నత పాఠశాల 1990-91 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నకిరేకల్, న్యూస్‌టుడే: నకిరేకల్ జడ్పీ ఉన్నత పాఠశాల 1990-91 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని పాఠశాల ఆవరణలో ఆదివారం నిర్వహించారు. మూడున్నర దశాబ్దాల తర్వాత ఒక చోట చేరిన చిన్ననాటి మిత్రులు తమ పాఠశాల రోజులను గుర్తుచేసుకున్నారు. ఆప్యాయంగా పలకరించుకున్నారు. తమకు చదువు చెప్పిన నాటి గురువులను సన్మానించారు. విశ్రాంత పీఈవో ముస్కు కృష్ణారెడ్డి, నాటి ఉపాధ్యాయులు ఎం. లక్ష్మారెడ్డి, ఎం.జనార్దన్‌రెడ్డి, కమలమ్మ, నాగేశ్వరరావు, పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు బి.లింగయ్య, వి.సోమేశ్, బి.కిరణ్, డి.వెంకటేశం, జరీనాబేగం, శ్రీలక్ష్మి, సరళ, మాధవి పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి గ్రామీణం: స్థానిక నలంద విద్యాలయ ఉన్నత పాఠశాలలో 2002-03 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబోధన చేసిన సత్యనారాయణ, శ్రీనువాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, జానయ్య, ఉమారాణి తదితర గురువులను పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. పూర్వ విద్యార్థులు గుంటోజు రమేష్, బోయపల్లి శ్రవణ్, జొన్నలగడ్డ రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లిలో 2002-03 పూర్వ విద్యార్థుల బృంద చిత్రం

దుర్గా నవరాత్రి ఉత్సవాల కరపత్రాల విడుదల

చిట్యాల, న్యూస్‌టుడే: దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని చిట్యాల కనకదుర్గ ఆలయంలో నిర్వహించే దుర్గామాత నవరాత్రి ఉత్సవాల కరపత్రాలను పుర ఛైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆలయ కమిటీ ఛైర్మన్ మారగోని ఆంజనేయులు ఆదివారం ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. వచ్చే నెల 3 నుంచి 12వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహించనున్నామని ఆలయ కమిటీ ఛైర్మన్ పేర్కొన్నారు. వనమా వెంకటేశ్వర్లు, పొన్నం లక్ష్మయ్యగౌడ్, రంగా వెంకటేశ్వర్లు, సైదులు, బొర్రారెడ్డి, అంజిరెడ్డి, అశోక్, ఆలయ కమిటీ డైరెక్టర్లు బుద్ధ విమల, వెంకటేశం, లింగస్వామి, నిఖిల్, సాయిలు, ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి పాల్గొన్నారు.

చిట్యాలలో కరపత్రాలు విడుదల చేస్తున్న పుర ఛైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆలయ కమిటీ ఛైర్మన్ ఆంజనేయులు తదితరులు

పీఆర్టీయూ కమిటీ ఎన్నిక

మునుగోడు,న్యూస్‌టుడే: పీఆర్టీయూ జిల్లా కార్యవర్గంలో మునుగోడు మండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా వలీ పాషా, సత్తిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులుగా విలియం రాజు, రాజేష్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులుగా నాగేశ్వరరావు, శేఖర్, గందమల్ల శ్రీనివాస్ నియమితులైనారు. పీఆర్టీయూ మండల అధ్యక్షులు సయ్యద్ యూసుఫ్ పాషా, ప్రధాన కార్యదర్శి మేకల అన్నెపు రెడ్డి వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న కమిటీ సభ్యులు

కేసీఆర్ పాలననే ప్రజలు కోరుకుంటున్నారు

మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

నకిరేకల్, న్యూస్‌టుడే: ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేశామన్న నమ్మకం, దమ్ము ఉంటే రేవంత్ సర్కార్ రెఫరెండం పెట్టాలని భారాస నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు. నకిరేకల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. క్షేత్రస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తెలంగాణలో రాక్షస పాలన సాగుతోందని ఆరోపించారు. ప్రజల సమస్యలు పరిష్కరించమంటే పేదల ఇళ్లను బుల్డోజర్లతో తొక్కిస్తూ పాలన చేస్తున్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ ఉంటేనే మేలు జరుగుతుందని పేద ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

నకిరేకల్: మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే లింగయ్య

సమావేశంలో భారాస మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, పుర మాజీ ఛైర్మన్ రాచకొండ శ్రీనివాస్, నాయకులు పెండెం సదానందం, పల్లె విజయ్, వెంకన్నగౌడ్ పాల్గొన్నారు.

చెడు రుగ్మతలు పారదోలేందుకు కృషి

నల్గొండ విద్యావిభాగం, న్యూస్‌టుడే: సమాజంలో చెడు రుగ్మతలను పారద్రోలేందుకు ఇంపాక్ట్ ఫౌండేషన్ కృషి చేయాలని నల్గొండ వన్ టౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి సూచించారు. నల్గొండలో జరిగిన ట్రైన్ ది ట్రైనర్ కార్యశాల కార్యక్రమానికి రెండోరోజు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ధ్రువపత్రాలు అందజేశారు. ఇంపాక్ట్ రీజియన్ అధ్యక్షుడు నూనె సుధర్శన్, డైరెక్టర్ సరిత, కోఆర్డినేటర్స్ గూడూరు అంజిరెడ్డి, రవికుమార్, ఉదయ్, కవిత పాల్గొన్నారు.

ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ధ్రువపత్రాలు అందజేసిన వన్ టౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి

నిర్మించారు.. వదిలేశారు

కట్టంగూరు, న్యూస్‌టుడే: రూ.లక్షలతో కట్టంగూరులో నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్ ఏళ్లుగా సేవలందించకుండా వృథాగా మారింది. సుమారుగా 22 క్రితం రూ.15 లక్షలతో జాతీయ రహదారికి ఆనుకుని పద్మశాలి కాలనీకి సమీపంగా నిర్మించారు. కాని కనీసం నెల రోజులు కూడా ప్రయాణికులకు సేవలందించ లేదంటే అతిశయోక్తి లేదు. బస్సుల కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులు నిత్యం ఎండలు భరిస్తూ రహదారిపై ప్రమాదకర స్థితిలో పడిగాపులు పడుతుండగా... బస్టాండ్ భవనం మాత్రం నానాటికి కంప చెట్లలో కూరుకుపోతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు చేపట్టి బస్టాండ్ సేవలు సద్వినియోగంలోకి తీసుకు రావాలని పలువురు కోరుతున్నారు.

తీరని రహదారి ఇక్కట్లు

కట్టంగూరు, న్యూస్‌టుడే: హైదరాబాద్- విజయవాడ నగరాలను కలిపే జాతీయ రహదారి కట్టంగూరు మండలంలో 14 కిలో మీటర్ల మేర విస్తరించి ఉంది. ఈ రహదారి తరచూ రక్తసిక్త మవుతూనే ఉంది. ఎందరో ప్రముఖులతో పాటు, సామాన్యులను ఇక్కడి ప్రమాదాలు బలి తీసుకుంటున్నాయి. మండల పరిధిలో ఈ రహదారిపై అయిటిపాముల, ముత్యాలమ్మగూడెం, కట్టంగూరు, పామనగుండ్ల గ్రామాలున్నాయి. పామనగుండ్లలో పై వంతెన నిర్మాణం జరగ లేదు. మిగతా గ్రామాల్లోని జనాభా ఆధారంగా భారీ అండర్ పాసింగ్ వంతెనలు కనీసం మూడు నిర్మించాల్సి ఉండగా, చిన్న అండర్ పాసింగ్ వంతెన ఒకటి మాత్రమే నిర్మించి యంత్రాంగం చేతులు దులుపుకుంది. దీంతో భారీ వాహనాలు, పాఠశాల బస్సులు ఐదు కిలో మీటర్ల మేర అదనంగా ప్రయాణించి రోడ్డుపై మళ్లాల్సి వస్తోంది. ఉన్న వంతెన బస్టాపులకు సమీపంగా లేకపోవడంతో ప్రయాణికులు ప్రమాదకర పరిస్థితుల్లో రోడ్డు దాటుతున్నారు. ఈ నేపథ్యంలో కొన్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. పాలకులు, ఉన్నత అధికారులు స్పందించి ఇరుకు వంతెనలను విస్తరించి, నూతనంగా మరో రెండు అండర్ పాసింగ్ వంతెనలు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

కట్టంగూరులో జాతీయ రహదారిపై ఇలా..

నేడు హ్యాండ్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక

కట్టంగూరు, న్యూస్‌టుడే: హ్యాండ్ బాల్ సీనియర్స్ పురుషుల, మహిళల విభాగంలో ఉమ్మడి నల్గొండ జిల్లా హ్యాండ్ బాల్ జట్లను ఈ నెల 30న ఎంపిక చేయనున్నట్లు ఆ సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్.పుల్లయ్య శనివారం తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు కట్టంగూరు మండలం చెర్వు అన్నారం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణకు ఉదయం 10 గంటల వరకు చేరుకోవాలని కోరారు. ఇక్కడ ఎంపికైన వారు రంగారెడ్డి జిల్లాలో అక్టోబరు 9 నుంచి జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. పూర్తి వివరాలకు చరవాణి నెంబర్ 97057 94159 లో సంప్రదించాలని కోరారు.

భాజపా సభ్యత్వ నమోదు

తిప్పర్తి, న్యూస్‌టుడే: ప్రతి గ్రామం, ప్రతి బూత్‌లో భాజపా సభ్యత్వాన్ని చేపడుతున్నట్లు కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని రాజుపేటలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని భాజపా ఆదివారం ప్రారంభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్క బూత్‌లో కనీసం 200 తగ్గకుండా సభ్యత్వం ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ భాజపా కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. పల్లె ప్రకాశ్, సందీప్‌రెడ్డి, బైరోజు శ్రీను, పల్లపు కల్యాణ్, నాగార్జున, మహేశ్, నాగరాజు, ఉపేందర్, శివ, శ్రవణ్, బన్నీ, మహేందర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో పాల్గొన్న కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి

రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక

నల్గొండ విద్యావిభాగం, న్యూస్‌టుడే: సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఎంప్లాయిస్ అసోసియేషన్ ఐకాస రాష్ట్ర అధ్యక్షులుగా నల్గొండ జిల్లాకు చెందిన తిరందాసు సంతోష్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో ఆదివారం సమగ్ర శిక్ష పరిధిలోని 18 విభాగాలు కలిసి సమావేశమై ఆయన్ను ఎన్నుకున్నారు. సంతోష్‌కుమార్ ప్రస్తుతం నల్గొండ జిల్లా కనగల్ మండలం జీఏడవెల్లి కాంప్లెక్స్ పరిధిలో సీఆర్‌పీగా పని చేస్తున్నారు.

నాణ్యమైన విద్యకు సంస్కరణలు అవసరం

సదస్సులో మాట్లాడుతున్న టీఎల్ఎఫ్ రాష్ట్ర ఛైర్మన్ కత్తి వెంకటస్వామి

నల్గొండ టౌన్, న్యూస్‌టుడే: తెలంగాణలో నాణ్యమైన విద్య కోసం ప్రభుత్వం నూతన సంస్కరణలు తీసుకు రావాలని తెలంగాణ లెక్చరర్స్ ఫోరం (టీఎల్ఎఫ్) ఛైర్మన్ కత్తి వెంకటస్వామి పేర్కొన్నారు. నల్గొండ పట్టణంలోని లెక్చరర్స్ భవన్‌లో ఆదివారం నిర్వహించిన విద్యా వ్యవస్థ సమాలోచన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉన్నత విద్య పూర్తిచేసిన యువతకు ఉపాధి అవకాశాల కోసం పారిశ్రామికరణను అభివృద్ధి పర్చాలని కోరారు. ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. టీఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ, ఉపాధ్యక్షుడు చుక్కా సైదులు, మహిళా అధ్యక్షురాలు రజిని, ప్రధాన కార్యదర్శి వేణు, ఎంజీయూ ప్రొఫెసర్ కె.అంజిరెడ్డి, ప్రముఖ విద్యావేత్త, విశ్రాంత ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ మారం గోనారెడ్డి, గోపి, మధు, జనార్దన్‌రెడ్డి, అంజి, ఉపేందర్, శివ రాంరెడ్డి పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షుడిగా మధు

నల్గొండ టౌన్: తెలంగాణ లెక్చరర్స్ ఫోరం (టీఎల్ఎఫ్) జిల్లా అధ్యక్షుడిగా పెరిక మధు ఎంపికయ్యారు. ఈయన్ను సంఘం రాష్ట్ర ఛైర్మన్ కత్తి వెంకటస్వామి, తదితరులు అభినందించారు.

సినిమాలు — నల్గొండ కల్చరల్, నకిరేకల్, న్యూస్‌టుడే

నల్గొండ: **నటరాజ్:** దేవర, **తిరుమల:** సత్యం సుందరం, **వెంకటేశ్వర:** మత్తు వదలరా 2
నకిరేకల్: **రామకృష్ణ-** సత్యం సుందరం, **వెంకటేశ్వర-** దేవర

పీఏసీఎస్ ఎన్నిక

నకిరేకల్, న్యూస్‌టుడే: వత్తన బంతులతో పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని వాసవి క్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు గజ్జల రామకృష్ణ చెప్పారు. నకిరేకల్ వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులు తయారు చేసిన 5,250 వత్తన బంతులను ఆదివారం పరిశీలించి మాట్లాడారు. తమ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాప్తంగా కోటి వృక్షాలను పెంచాలన్న లక్ష్యంతో వత్తన బంతుల తయారీని ప్రోత్సహిస్తున్నామని వివరించారు. కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు గుండా నరేందర్, కార్యదర్శి వీరవెల్లి రఘునాథ్, గుండా గోపి, ఉప్పల సంతోష్, చందా కృష్ణయ్య పాల్గొన్నారు.

నకిరేకల్: వత్తన బంతులు పరిశీలిస్తున్న వాసవి క్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు రామకృష్ణ, క్లబ్ అధ్యక్షుడు నరేందర్

అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలి: సీపీఎం

మర్రిగూడ, న్యూస్‌టుడే: అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఇందూర్తి గ్రామంలో నిర్వహించిన ఆ గ్రామశాఖ ఆరో మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఏర్పుల యాదయ్య, ధనుంజయ్య, సత్తయ్య, ముత్యాలు, దుర్గమ్మ, గిరివెంకటయ్య, వెంకన్న, రాఘవేంద్రలు ఉన్నారు.

సేవలకు గుర్తింపు

నల్గొండ టౌన్, న్యూస్‌టుడే: లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 2023-24 సంవత్సరానికి సంబంధించి నల్గొండ, ఖమ్మం జిల్లాల నుంచి ఉత్తమ రీజియన్ ఛైర్మన్‌గా నల్గొండ జిల్లా కేంద్రానికి చెందిన గట్టుపల్లి అశోక్‌రెడ్డి ఎంపికయ్యారు. ఆదివారం ఖమ్మంలో నిర్వహించిన లయన్స్ క్లబ్ కార్యక్రమంలో ఈయన ఈ అవార్డును అందుకున్నారు. లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ యారాల ప్రభాకర్‌రెడ్డి, కేవీ. ప్రసాద్ అభినందనలు తెలిపారు.



లయన్స్ క్లబ్ ఉత్తమ రీజియన్ ఛైర్మన్ అవార్డు అందుకుంటున్న అశోక్‌రెడ్డి

'నిత్యావసరాల ధరల అదుపులో విఫలం'

కేతేపల్లి, న్యూస్‌టుడే: రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర సరకుల ధరల అదుపులో పాలక ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి చెప్పారు. కేతేపల్లి మండలం బొప్పారంలో ఆదివారం జరిగిన సీపీఎం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించిన భాజపా, కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలపై పన్నుల భారాన్ని మోపడమే లక్ష్యంగా పని చేస్తున్నాయని విమర్శించారు. వివిధ శాఖల్లో ఖాళీలను భర్తీ చేయకపోవడం వల్ల నిరుద్యోగం పెరిగిపోతుందని పేర్కొన్నారు. సీపీఎం మండల కార్యదర్శి చింతపల్లి లూర్థు మారయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యుడు చినవెంకులు, నాయకులు ఎల్.రాజు, సి. హెచ్.సత్తయ్య, సైదులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది

కేతేపల్లి, న్యూస్‌టుడే: అన్ని ప్రభుత్వ ఉద్యోగాలలో కంటే ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు డీవీఎస్ ఫణి కుమార్ చెప్పారు. కేతేపల్లి మండలంలో పని చేస్తూ ఉత్తమ ఉపాధ్యాయులుగా రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలలో ఎంపికైన వారికి పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఆదివారం సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో ఫణికుమార్ మాట్లాడుతూ అంకితభావంతో పని చేసిన గురువులకు ఎల్లప్పుడూ తగిన గుర్తింపు, ఆదరణ ఉంటాయని చెప్పారు. పీఆర్టీయూ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు డి.శ్రీనివాస్, ఎం.నిరంజన్‌రెడ్డి, జి. కుశలవరెడ్డి, ఎం.జాన్‌రెడ్డి, వి.రాధాకృష్ణమాచారి, ఎం.నర్సయ్య, ఎల్.సత్యనారాయణ, కె.వెంకటరెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఫణికుమార్, నాయకులు

సంక్షిప్త సమాచారం

ఎన్నిక... నార్కట్‌పల్లి గ్రామీణం: టీఎస్ యూటీఎఫ్ నార్కట్‌పల్లి మండల సభ్యులను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సైదులు ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడు నర్ర రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ, కోశాధికారి యన మళ్ల నరేశ్‌ను ఎన్నుకున్నారు.

సంస్మరణ... నకిరేకల్: మోదినిగూడెం గ్రామానికి చెందిన వైతు ప్రతినిధి పేర్ల లచ్చయ్య(70) సంస్మరణ సభలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలతో నివాళి అర్పించారు. భారాస మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, పుర మాజీ ఛైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్ పల్లె విజయ్, కృష్ణకాంత్, సదానందం పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత.. నాంపల్లి: మండల పరిధిలోని రాందాస్‌తండాకు చెందిన దంపతులు 2020లో కుటుంబ కలహాల కారణంగా ఆత్మహత్యకు పాల్పడ

మిర్యాలగూడ

• మిర్యాలగూడ • నాగార్జునసాగర్ • దేవరకొండ

వ్యక్తిగత ఆరోగ్యంపై అవగాహన అవసరం

మిర్యాలగూడ పట్టణం, న్యూస్‌టుడే: వ్యక్తిగత ఆరోగ్యంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకుడు పాదూరి రమణారెడ్డి, డాక్టర్ రాజు అన్నారు. జవివే ఆధ్వర్యంలో ఆదివారం మిర్యాలగూడలోని మినా మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థి దశలో వచ్చే అనారోగ్య సమస్యలపై నిర్వహించిన సదస్సులో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు కోల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వరద రాక

డిండి: ఎగువ ప్రాంతం నుంచి దుందుభి వాగు ద్వారా డిండి జలాశయంలోకి వరద నీరు వచ్చి చేరుతోంది. ఆదివారం 8,600 క్యూసెక్కుల వరద నీరు వచ్చినట్లు.. అదే మోతాదులో కుడి, ఎడమ, స్పిల్‌వే, అలుగు ద్వారా దిగువకు నీరు విడుదలవుతున్నట్లు ఏఈ ఫయాజ్ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
77994 92939
99121 74975
98487 81656

మిర్యాలగూడ పట్టణం, న్యూస్‌టుడే:

? పట్టణంలోని సుందర్‌నగర్‌లో సాయినగర్ కాలనీ శివారు వీధుల్లో రోడ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నాం.
– శ్రీనివాస్, మిర్యాలగూడ

✔ రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తాం.
– ఎండీ యూసుఫ్, పుర కమిషనర్, మిర్యాలగూడ

వర్షం నీరు.. కష్టం తప్పని తీరు

పెద్దఅడిశర్లపల్లి, న్యూస్‌టుడే: పీఏపల్లిలో ఇటీవల కురిసిన భారీ వర్షానికి పీఏపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం జలమయమైంది. గత ఏడాది రూ.20 లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో ఈ భవనాన్ని నూతనంగా నిర్మించారు. అధికారులు, నాయకులు ముందస్తు ప్రణాళిక లేకుండా ఈ భవనాన్ని గ్రామంలోని భూగర్భడ్రైనేజీ సెప్టిక్ ట్యాంకుల సమీపంలో జాలుప్రదేశంలో నిర్మించడంతో ఎగువ నుంచి వచ్చే వరదనీరు కార్యాలయం చుట్టుపక్కల నిలిచి కార్యాలయంలోకి వచ్చి చేరుతోంది. ఈ నీరు బయటకు ప్రవహించే మురుగుకాల్వ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో కార్యాలయం నీటిలోనే మగ్గాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ విషయమై 'న్యూస్‌టుడే' ప్రత్యేకాధికారి చంద్రమౌళి దృష్టికి తీసుకెళ్లగా సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు.

తుంగపాడు.. బెంగపాటు

కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారిపై మిర్యాలగూడ మండలం తుంగపాడు బంధంపై ఉన్న వంతెన రక్షణ గోడలు కూలిపోయి ప్రమాదకరంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో ఉన్న వంతెనపై రాత్రి పగలు వేలాది వాహనాలు ప్రయాణిస్తుంటాయి. ఇటీవల భారీ వాహనం అదుపుతప్పి ఢీకొట్టడంతో ఇవి కూలిపోయాయి. వంతెనకు ఒక వైపున ఇవి కుంగిపోయి ప్రాణాంతకంగా మారింది. వాహనాలు ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణనష్టం వాటిల్లే ప్రమాదం పొంచి ఉంది. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి గోడలు నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు. లారీ ఢీకొనటంతో వంతెన రెయిలింగ్ కూలిపోయిందని, దీనిపై కేసు నమోదు చేయించామని, వారి నుంచి డబ్బులు రికవరీ చేయించి మరమ్మతులు చేయిస్తామని జాతీయ రహదారి డీఈ బాలునాయక్ తెలిపారు. – న్యూస్‌టుడే, వేములపల్లి, మిర్యాలగూడ

పేదల పక్షాన సీపీఎం పోరాటం

సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

దామరచర్ల: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పేదల పక్షాన సీపీఎం నిరంతరం పోరాటం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గాంధీనగర్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల వల్ల ఆర్థిక సంక్షోభం నెలకొందన్నారు. వినోద్‌నాయక్, పాపానాయక్, ఈదయ్య, కోటిరెడ్డి, దయానంద్ తదితరులున్నారు.

మిర్యాలగూడ పట్టణంలోని తాళ్లగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎదుట కొద్దిపాటి వర్షం వచ్చినా నీరు రోజుల తరబడి నిలిచి ఉంటుండగా విద్యార్థులు స్థానికులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. ఇటీవల తరచూ వర్షాలు కురుస్తుండగా నీరు ప్రవహించేందుకు తగిన ఏర్పాట్లు లేక మురుగు కాల్వలు నిండి నీరు వీధిలో నిలుస్తోంది. దీంతో స్థానికంగా విద్యార్థులు, మహిళలు నడిచి వెళ్లేందుకు అసౌకర్యానికి లోనవుతున్నారు. సంబంధిత పుర అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. పారిశుద్ధ్య సిబ్బందిని పంపి వర్షం నీరు వెళ్లేందుకు తగిన ఏర్పాటు చేస్తామని కమిషనర్ యూసుఫ్ తెలిపారు.
– న్యూస్‌టుడే, మిర్యాలగూడ

అపోహలు – నిజాలు

పరామర్శ.. మాడ్గులపల్లి: మండలంలోని తోపుచర్ల గ్రామానికి చెందిన భారాస గ్రామశాఖ అధ్యక్షుడు ఎరెడ్ల అంజిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నారు. భారాస నాయకులు నవీన్‌రెడ్డి, మండలాధ్యక్షుడు బాబయ్య, భిక్షం పరామర్శించారు.

నియామకం.. గుర్రంపోడు: దేవరకొండ మార్కెట్‌కమిటీ వైస్‌ఛైర్మన్‌గా గుర్రంపోడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తగుల్ల సర్వయ్య ఎన్నికయ్యారు. ఈ మేరకు వ్యవసాయ, సహకారశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన మాజీ మంత్రి కుందూరు జానారెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సర్వయ్య తెలిపారు.

సంతాపం.. వేములపల్లి: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కోట మల్లయ్య శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ ఆదివారం మల్లయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్సీ సెల్ జిల్లా వైస్‌ఛైర్మన్ పుట్టల శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు పుట్టల పెదవెంకన్న, మాజీ సర్పంచి నాగవెళ్లి మధు, దైద గిరి, వెంకన్న పాల్గొన్నారు.

ఆత్మరక్షణ విద్యలో తర్ఫీదు ఉపయోగకరం: బీఎల్‌ఆర్

మిర్యాలగూడలో జాతీయ స్థాయి కరాటే పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీఎల్‌ఆర్

మిర్యాలగూడ పట్టణం, న్యూస్‌టుడే: ఆత్మరక్షణ విద్యలో శిక్షణ పొందడం వల్ల వేధింపులు, దాడుల నుంచి స్వీయరక్షణ పొందడంతో పాటు వివిధ పోటీల్లో రాణించి పేరు తెచ్చుకోవచ్చని ఎమ్మెల్యే బీఎల్‌ఆర్ అన్నారు. సుమన్ షోటోఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం మిర్యాలగూడలో జాతీయ స్థాయి కరాటే పోటీలను ప్రారంభించి మాట్లాడారు. పోటీల్లో తెలంగాణ నుంచి 400 మంది, ఏపీ నుంచి 170 మంది, తమిళనాడు నుంచి 66 మంది, హరియాణా నుంచి 90 మంది, కర్ణాటక నుంచి 110 మంది సొప్పున మొత్తం 836 మంది పాల్గొన్నట్లు అకాడమీ జాతీయ అధ్యక్షుడు బూడిద సైదులు, కరాటే శిక్షకుడు రామకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్, వ్యాపారవేత్త గుడిపాటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సత్కారం.. మిర్యాలగూడ: సమాజంలో భావి భారత పౌరులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై మాత్రమే ఉంటుందని ఎమ్మెల్యే బీఎల్‌ఆర్ అన్నారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణకాంత్‌నాయక్‌ను ఆదివారం మిర్యాలగూడలో ఘనంగా సత్కరించి మాట్లాడారు. ఉపాధ్యాయులు సమాజానికి మార్గనిర్దేశకులుగా ఉండాలన్నారు. మాజీ ఎమ్మెల్యేలు భాస్కర్‌రావు, రంగారెడ్డి, విజయసింహారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

పరామర్శ.. మిర్యాలగూడ పట్టణం: రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి నలమాద పురుషోత్తంరెడ్డి ఆదివారం మృతి చెందగా.. మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్‌ఆర్ హైదరాబాద్‌లో ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కౌన్సిలర్ రవినాయక్, నాగునాయక్ తదితరులు ఉన్నారు.

ఆత్మీయ సమ్మేళనం.. ఆనందమయం

హాలియా, న్యూస్‌టుడే: మండలంలోని యాచారం జడ్పీ ఉన్నత పాఠశాల 2003-2004 పదోతరగతి పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అలరించింది. రెండు దశాబ్దాల అనంతరం కలసిన బాల్య మిత్రులు చిన్ననాటి మధురస్మృతులు పంచుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకున్నారు. విద్యాబుద్ధలు చెప్పిన ఆనాటి గురువులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు బ్రహ్మయ్య, ఫాతిమా, మోహన్ రావు, మారయ్య, లక్ష్మయ్య, పూర్వవిద్యార్థులు యూనస్, రాజగోపాల్‌రెడ్డి, శోభన్‌బాబు, జావీద్ పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

నూతన కమిటీ ఎన్నిక

మిర్యాలగూడ, న్యూస్‌టుడే: దళిత ప్రజా సంక్షేమ సంఘం మిర్యాలగూడ నూతన కమిటీని ఆదివారం స్థానికంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఆకారపు రాములు, పల్లె ప్రభాకర్, ఉపాధ్యక్షుడిగా పందిరి పరశురాములు, కోశాధికారిగా వినోద్‌తో పాటు పలువురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు సూర్యనారాయణ, గుంజ శ్రీనివాస్, ఎల్లయ్య, నాగయ్య, నరేందర్, రాజు, మురళి తదితరులు పాల్గొన్నారు.

నూతన అధ్యక్షుడు రాములును సత్కరిస్తున్న వివిధ సంఘాల నాయకులు

మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలి: ఎమ్మెల్యే

అలివేలు దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్ దంపతులు

దేవరకొండ, చింతపల్లి, న్యూస్‌టుడే: నూతనంగా దేవరకొండ మార్కెట్ ఛైర్‌పర్సన్లుగా నియమితులైన నాయిని జమున, దొంతం అలివేలు రైతులకు మేలు కలిగేలా కృషిచేయాలని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో నూతనంగా ఎన్నికైన ఛైర్ పర్సన్లను ఎమ్మెల్యే సన్మానించారు. సిరాజ్‌ఖాన్, నాయిని మాధవరెడ్డి, దొంతం సంజీవ రెడ్డి తదితరులున్నారు.

ఎంపికలో అన్యాయం.. చింతపల్లి: మాల్ మార్కెట్ కమిటీ పాలకవర్గంలో పార్టీకి పని చేసే కార్యకర్తలకు అన్యాయం జరిగిందని కాంగ్రెస్ కార్మిక సంఘం నాయకులు రషీద్ అన్నారు. కమిటీలో స్థానికులకు అవకాశం దక్కలేదన్నారు. ఎమ్మెల్యే బాలునాయక్ చొరవ తీసుకొని తిరిగి నియామకం చేపట్టాలని కోరారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

మాడ్గులపల్లి, న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన ఘటన మాడ్గులపల్లి మండలలోని కుక్కడం గ్రామంలో చోటు చేసుకొంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన **లొడంగి గోవింద్(45)** వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. వ్యవసాయ బావి వద్ద మోటారుకు సంబంధించిన స్టార్టర్‌లోకి విద్యుత్తు సరఫరా జరిగే తీగ తెగిపోవటంతో ఆదివారం ఉదయాన్నే కుమారుడు నరేశ్‌తో కలిసి వెళ్లాడు. తెగిన తీగను సరి చేస్తుండగా, ఒక్కసారిగా విద్యుత్తు సరఫరా జరిగి కిందపడి అపస్మారక స్థితిలోకి చేరాడు. పక్కనే ఉన్న కుమారుడు భయంతో తల్లికి సమాచారం ఇవ్వగా.. ఆమె మరికొంత మందితో అక్కడికి చేరుకొని గోవింద్‌ను మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యుడు గోవింద్ మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతుడి భార్య నాగలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణయ్య తెలిపారు.

మిర్యాలగూడ పట్టణం: ప్రమాదాలు, అనారోగ్యం కారణంగా మృతి చెందిన తమ కుటుంబ సభ్యుల నేత్రాలను దానం చేయడంతో ఇతరుల కుటుంబాల్లో వెలుగులు నిండుతాయని మిర్యాలగూడలోని డైమండ్ నేత్రనిధి వ్యవస్థాపకుడు మాశెట్టి శ్రీనివాస్ అన్నారు. కుక్కడం గ్రామానికి చెందిన లొడంగి గోవింద్(45) మృతి చెందగా.. కుటుంబ సభ్యుల అంగీకారంతో స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో ఆయన నేత్రాలను సేకరించి మాట్లాడారు. పట్టణానికి చెందిన మద్ది సక్కుబాయి(80) అనారోగ్యంతో మృతి చెందగా.. కుటుంబ సభ్యుల అంగీకారంతో ఆమె నేత్రాలను సేకరించామన్నారు. సేకరించిన నేత్రాలను హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ ఐ బ్యాంకుకు పంపించినట్లు తెలిపారు. విజయభాస్కర్, టెక్నీషియన్ రమేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, గాంధీ, నాగరాజు, లింగయ్య పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి బలవన్మరణం

దేవరకొండ, న్యూస్‌టుడే: ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడిన ఘటన దేవరకొండ పట్టణంలో ఆదివారం జరిగింది. పోలీసులు వివరాల మేరకు.. పట్టణానికి చెందిన కంచర్ల తిరుపతయ్య(47) తహసీల్దార్ కార్యాలయం ఎదుట భార్యతో జీవిస్తూ హోటల్‌లో మాస్టర్‌గా పనిచేస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులు కారణంగా కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో ఉదయం టీ తాగిన అనంతరం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల గోడ ఎక్కి చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తల్లి లచ్చులమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కోటేష్ తెలిపారు.

నేడు హ్యాండ్ బాల్ జిల్లా జట్ల ఎంపిక

కట్టంగూరు, న్యూస్‌టుడే: హ్యాండ్ బాల్ సీనియర్స్ పురుషుల, మహిళల విభాగంలో ఉమ్మడి నల్గొండ జిల్లా హ్యాండ్ బాల్ జట్లను ఈ నెల 30న ఎంపిక చేయనున్నట్లు ఆ సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్.పుల్లయ్య శనివారం తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు కట్టంగూరు మండలం చెర్వు అన్నారం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణకు ఉదయం 10 గంటల వరకు చేరుకోవాలని కోరారు. ఇక్కడ ఎంపికైన వారు రంగారెడ్డి జిల్లాలో అక్టోబరు 9 నుంచి జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

సినిమాలు మిర్యాలగూడ పట్టణం, న్యూస్‌టుడే

రాఘవ: దేవర, **వెంకటేశ్వర:** దేవర, **శ్రీనివాస:** సత్యం సుందరం, **విట్రోస్:** మత్తు వదలరా-2, దేవర,సత్యం సుందరం

ఆర్టీఏ అధికారులమని చెప్పి అక్రమ వసూళ్లు

నిడమనూరు, న్యూస్‌టుడే: ఆర్టిఏ అధికారుల మంటూ బెదిరించి.. ఇద్దరు వ్యక్తులు డబ్బులు వసూలు చేసి ఉడాయించిన ఘటన నిడమనూరు మండలంలో ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. త్రిపురారానికి చెందిన పడిశాల శివ ట్రాక్టర్‌ను తన తమ్ముడు పడిశాల సైదులు తీసుకుని శుక్రవారం త్రిపురారం నుంచి పశువుల ఎరువును మండలంలోని గుంటిపల్లిలో దించేసి తిరిగి వస్తున్నాడు. బొక్కమంతలపహాడ్ సమీపంలోని ఆముదాల పరిశ్రమ వద్దకు రాగానే వెనుక నుంచి వచ్చిన ఇద్దరు వ్యక్తులు ట్రాక్టర్‌ను అడ్డగించారు. తాము ఆర్టీఏ అధికారులమని చెప్పి, ట్రాక్టర్‌కు అన్నిపత్రాలు సరిగా ఉన్నాయా అని సైదులు ప్రశ్నించారు. సరిగా పత్రాలు చూపించకపోవటంతో బండిని పోలీస్‌స్టేషన్‌కు తరలించమని, లేకుంటే జరిమానా చెల్లించాలని అతడిని బెదిరించారు. ఆ మాటలకు భయపడిన సైదులు ఈ విషయాన్ని ట్రాక్టర్ యజమాని శివకు చెప్పాడు. శివ వీరితో చరవాణిలో మాట్లాడగా నగదును ఫోన్‌పే చేస్తే రసీదు ఇస్తామని చెప్పారు. దీంతో శివ రూ.4,350 కలుకూరి గోపి అనే వ్యక్తికి పంపాడు. అనంతరం రసీదు అడగ్గా వారు అక్కడి నుంచి ఉడాయించారు. ఆ నంబరుకు ఫోన్‌చేస్తే స్విచ్ఛాఫ్ రావటంతో శివ మోసపోయానని గ్రహించి నిడమనూరు స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై ఎస్సై గోపాల్‌రావు మాట్లాడుతూ నంబరును ట్రేస్ చేశామని.. నిందితులది దామరచర్లకు చెందిన వ్యక్తిగా గుర్తించామని.. త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.

ఆకలి తీర్చడంలో ప్రథమ స్థానం

అవార్డు స్వీకరిస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ చైతన్య జన సేవా సంఘం దివ్యాంగ ప్రతినిధులు

మిర్యాలగూడ పట్టణం, న్యూస్‌టుడే: ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లాల పరిధిలో హంగర్ ప్రోగ్రాం(ఆకలి తీర్చడం)లో మిర్యాలగూడలోని లయన్స్ క్లబ్ చైతన్య జనసేవా సంఘం దివ్యాంగ ప్రథమ స్థానంలో నిలిచి అవార్డు సాధించినట్లు క్లబ్ ప్రతినిధులు కోల సైదులు, సింగు రాంబాబు తెలిపారు. ఆదివారం భద్రాద్రి జిల్లా పాల్వంచలో జరిగిన కార్యక్రమంలో పలు విభాగాల్లో క్లబ్‌లకు అవార్డులు, ప్రశంసాపత్రాలు అందించారన్నారు. ఈ సందర్భంగా పలు క్లబ్బుల ప్రతినిధులు వీరిని అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

తేజ

హాలియా, న్యూస్‌టుడే: హాలియా పట్టణానికి చెందిన చింతలచెరువు తేజ రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఇటీవల జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ చాటి అక్టోబరు 1, 2 తేదీల్లో ఖమ్మం జిల్లా కొత్తగూడెం జరగనున్న రాష్ట్ర స్థాయి అండర్-17 ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొంటారని ఆదివారం కోచ్ లింగ్యానాయక్ తెలిపారు. ప్రస్తుతం తేజ చందూరులోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు.

క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం

దేవరకొండలో జరిగే ఆటల పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

దేవరకొండ, న్యూస్‌టుడే: క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని డాక్టర్ కృష్ణ, ఏకల్ అభియాన్ నల్గొండ జిల్లా అంచల్ సమితి అధ్యక్షుడు వనం జగదీశ్వర్‌లు అన్నారు. దేవరకొండలో 2024 ఏకల్ అభియాన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు జరిగాయి. హాలియా జట్టు మొదటి, పీఏపల్లి జట్టు రెండో, చందంపేట జట్టు మూడో బహుమతులు గెలుపొందాయి. శ్రీనివాస్‌రెడ్డి, జయ, వీరబ్రహ్మ లక్ష్మినర్సింహ, రాఘవచారి, చంద్రశేఖర్, రామకృష్ణ తదితరులున్నారు.

నాలాల్లో వ్యర్థాలు.. ఇబ్బందుల్లో ప్రజలు

మిర్యాలగూడలోని ప్రధాన నాలాల్లో వ్యర్థాలు భారీగా పేరుకుపోయి.. మురుగునీరు నిలిచిపోతుంది. దీంతో భరించలేని దుర్వాసనతో పాటు దోమలు విపరీతంగా వ్యాప్తి చెందుతూ సమీప కాలనీల్లోని ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించి నాలాల్లోని వ్యర్థాలను తొలగించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. నాలాల్లో వ్యర్థాలను త్వరలోనే తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని పుర కమిషనర్ ఎండీ యూసుఫ్ తెలిపారు.
– న్యూస్‌టుడే, మిర్యాలగూడ పట్టణం

పంటలు ఎండుతున్నాయ్.. జర పట్టించుకోండి..!

మండలంలో మదనపురం సబ్ స్టేషన్ పరిధిలోని ఉమ్మపురం గ్రామ శివారులోని విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులకు గురవడంతో నాలుగు రోజులుగా సరఫరా నిలిచిపోయింది. దీంతో సాగు చేసిన వరి పంటలు ఎండిపోతున్నాయని స్థానిక రైతులు విద్యుత్తు అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు. అయినా ఫలితం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్‌కు విద్యుత్తు సరఫరా ఎందుకు నిలిచిపోయిందో లైన్‌మెన్‌కు తెలియడం లేదని వారు తెలిపారు. రూ.వేల పెట్టుబడి సాగు చేస్తున్న వరి పంటలకు నీళ్లు లేకపోవడంతో ఎండిపోతున్నాయని తెలిపారు. ఈ విషయమై పలుమార్లు విద్యుత్తు ఏఈ మురళీకృష్ణను చరవాణిలో సంప్రదించగా అందుబాటులోకి రాలేదు. - చింతపల్లి, దేవరకొండ, న్యూస్‌టుడే:

ఉమ్మపురం శివారులో ఎండిపోతున్న వరి పంట

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

నాగార్జునసాగర్, న్యూస్‌టుడే: జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఐజేయూ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం సాగర్ యూత్ హాస్టల్‌లో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు హెల్త్‌కార్డులు, ఇళ్ల స్థలాలు అందే విధంగా ఐజేయూ కృషి చేస్తుందన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న జర్నలిస్టులు ప్రభుత్వం అందజేసే పథకాలను పొందడానికి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. దరఖాస్తులను త్వరలోనే తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్‌కు అందజేస్తామన్నారు. జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా పనిచేసిన మహేందర్‌రెడ్డిని సంఘం నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. గిరిధర్, శ్రీనివాసు, అహ్మద్, యాదగిరి, రామకృష్ణ, లింగయ్య, వెంకట్‌రెడ్డి, రమేష్, శ్రీనివాసరెడ్డి, వెంకన్న, అశోక్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గ ఎన్నిక: సాగర్‌లో నిర్వహించిన ఐజేయూ సర్వసభ్య సమావేశం అనంతరం జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఇందులో గౌరవ అధ్యక్షుడిగా దూసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, అధ్యక్షుడిగా పాకాల నర్సింహ, కార్యదర్శిగా ప్రకాష్, ఉపాధ్యక్షుడిగా సీహెచ్ రాజు, కోశాధికారిగా సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా అప్పారావు ఎన్నికయ్యారు.

భూమికి పచ్చని రంగేసినట్లు..!

నెల రోజుల కిందట నాటువేసిన వరి పెరిగి భూమికి పచ్చని రంగేసినట్లుగా కనువిందు చేస్తోంది. అడవిదేవులపల్లి మండలం మొల్కుచర్ల లోని ప్రాథమికోన్నత పాఠశాలకు ఎదురుగా ఈ మనోహర దృశ్యం చూపరులను ఆకట్టుకుంటోంది. – న్యూస్‌టుడే, అడవిదేవులపల్లి

వినాయక.. శిథిలాలు తొలగాలిక

సాగర్ దయ్యాలగండి పుష్కరఘాట్ వద్ద వినాయక విగ్రహాల శిథిలాలతో నిండిపోయి అపరిశుభ్రంగా ఉంది. ఇటీవల నిర్వహించిన గణేశ్ నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను ప్రభుత్వం ఈ ప్రదేశంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించింది. విగ్రహాలను ఘాట్ మెట్ల పైనే వదిలేయడంతో శిథిలాలతో అపరిశుభ్రంగా తయారైంది. వెంటనే అధికారులు మెట్ల మీద నుంచి తొలగించడానికి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నాగార్జునసాగర్



(c) eenadu